# తెలంగాణ కిరణం

ఆదివారం, ఆగష్టు 25, 2024 | ప్రజల కోసం - మాఅక్షరం | సంపుటి : 16 సంచిక : 100 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


### ఏపీ నుంచి తెలంగాణకు రావాల్సిన

## నిధులు ఇప్పించండి

### - నిర్మలతో భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం ఢిల్లీలో భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను వివరించి సాయం చేయాలని కోరామని చెప్పారు. విభజన చట్టంలో పేర్కొన్న మేరకు ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రావాల్సిన నిధులు ఇంకా రాలేదని, వాటిని వెంటనే ఇప్పించే విధంగా చూడాలని కోరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. 2014-15లో కేంద్ర ప్రభుత్వం పథకాలకు సంబంధించి ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలకు చెందిన మొత్తం నిధులను ఏపీ ఖాతాలోనే వేశారన్నారు. తెలంగాణ వాటా నిధులు తిరిగ ఇవ్వాలనికేంద్రమంత్రిని కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు రాష్ట్రానికి రాలేదని ఆ నిధులు కూడా వెంటనే విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే స్పందించి పెండింగ్ అంశాలపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని భట్టి విక్రమార్క చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చెప్పిన 8 అంశాలపై నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర అధికారులతో ఒక సమావేశం ఏర్పాటు చేసి పరిష్కార మార్గం చూపిస్తామని తెలిపారనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రమంత్రి నిర్మలకు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ కన్వెన్షన్ కూల్చివేత

- కూల్చివేతలపై స్టే విధించిన కోర్టు, స్టే వచ్చిన నిరాశే
- అప్పటికే కూల్చివేత అయిపోయిందని స్పష్టం
- ఎన్ కన్వెన్షన్ అక్రమ నిర్మాణమే
- ఎలాంటి అనుమతే లేవన్న హైడ్రా కమిషనర్
- సంచలన విషయాలు బయటపెట్టిన రంగనాథ్



**హైదరాబాద్** హైదరాబాద్ మాదాపూర్‌లో ఉన్న హీరో అక్కినేని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారులు కూల్చి వేశారు. దీనిపై నాగార్జున హైకోర్టును ఆశ్రయించడంతో కూల్చివేతలపై స్టే ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ వార్తలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఖండించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై ఏ కోర్టు స్టే ఇవ్వలేదని పేర్కొన్నారు. మరోవైపు తుమ్మిడికుంట చెరువులోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో భూమిని ఆక్రమించి ఎన్ కన్వెన్షన్ నిర్మించారని తెలిపారు. అంతేకాకుండా ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ అనుమతులు కూడా లేవని వెల్లడించారు. ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ శనివారం సాయంత్రం ఒక ప్రకటన విడుదల చేశారు. తుమ్మిడికుంట చెరువులోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలోని ఆక్రమణలను హైడ్రా, జీహెచ్ఎంసీ, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ సిబ్బంది కలిసి కూల్చివేసినట్లు చెప్పారు. తుమ్మిడికుంట చెరువులోని అనధికార నిర్మాణాల్లో ఎన్ కన్వెన్షన్ ఒకటి అని చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఎకరం 12 గుంటలు బఫర్ జోన్ పరిధిలోని 2 ఎకరాల 18 గుంటల్లో ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మించారని ఏవీ రంగనాథ్ వెల్లడించారు. ఈ ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేవని బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ - బీఆర్ఎస్ కింద అనుమతుల కోసం ఎన్ కన్వెన్షన్ సెంటర్ యాజమాన్యం ప్రయత్నించిందని అయితే సంబంధిత అధికారులు మాత్రం అందుకు అనుమతించలేదని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు. ఇక తుమ్మడికుంటపై 2014లో హెచ్ఎండీఏ అధికారులు నోటిఫికేషన్ ఇచ్చారని రంగనాథ్ వివరించారు. ఈ నోటిఫికేషన్ తర్వాత ఎన్ కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టుకు వెళ్లిందని దానిపై స్పందించిన కోర్టు చట్టబద్ధంగా ఉండాలని గతంలోనే ఆదేశించ నట్లు చెప్పారు. 2017లో ఎఫ్‌టీఎల్ సర్వే నివేదికపై కేసు పెండింగ్‌లో ఉందని ఎన్ కన్వెన్షన్‌కు సంబంధించి ఇప్పటివరకు ఏ కోర్టు కూడా స్టే ఇవ్వలేదని రంగనాథ్ స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌కు సంబంధించి ఎన్ కన్వెన్షన్ తప్పుదోవ పట్టించి వాణిజ్య కార్యక్రమాలు సాగించిందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. ఇక ఈ ఎన్ కన్వెన్షన్ కూల్చివేతలపై ఢిల్లీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అక్కడే మీడియాతో మాట్లాడారు. చెరువులు ఆక్రమణకు గురికాకూడదనే హైడ్రా ఏర్పాటు చేశామని నోటీసులు ఇచ్చాకే చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. నేరుగా చెరువులో కట్టిన నిర్మాణాలను మొదట కూల్చేస్తున్నారని చెప్పారు. గత 10 ఏళ్లలో ఆక్రమణకు గురైన చెరువులకు సంబంధించి శాటిలైట్ ద్వారా ఫొటోల ద్వారా గుర్తిస్తున్నామని తెలిపారు. ప్రజల ఆస్తులు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### ఉదయం కూల్చివేశాం, మధ్యాహ్నం కోర్టు స్టే

ఎన్ కన్వెన్షన్ యజమానులు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో పర్మిషన్ లేకుండా అక్రమ కట్టడాలు చేపట్టి కమర్షియల్ గా వినియోగించారని హైడ్రా పేర్కొంది.

ఎన్ కన్వెన్షన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ ఎలాంటి అనుమతి ఇవ్వకున్నా కబ్జా చేసిన చోట నిర్మాణాలు చేపట్టారని హైడ్రా సంచలన ఆరోపణలు చేసింది. ఈ క్రమంలో బిల్డింగ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ కింద క్రమబద్ధీకరణ చేసుకోవాలని యత్నించినా ప్రయోజనం లేకపోయింది.

అధికారులు రెగ్యూలరైజ్ చేయడానికి నిరాకరించారు. వర్షా కాలంలో తమ్మిడికుంట చెరువు చుట్టుపక్కల వరద నీరు చేరుతుంది. చాలా ఇళ్లలోకి నీరు చేరి, స్థానికులు తీవ్ర ఇబ్బంది పడ్డారని పేర్కొంది. శనివారం ఉదయం హైడ్రా అధికారులు, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఎన్ కన్వెన్షన్ సెంటర్ సహా పలు అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్ కన్వెన్షన్ పై హైకోర్టు మధ్యాహ్నం స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## పల్లాపై చర్యలు.. హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్** హైదరాబాద్ నగరంలో చెరువులు, కుంటలు, పార్కులు, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి నిర్మించిన భవనాలను.. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ - హైడ్రా.. నేలమట్టం చేస్తోంది. గత కొన్ని రోజులుగా నగరంలో హైడ్రా అధికారుల చర్యలతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా శనివారం తెల్లవారుజామున మాదాపూర్ నడిబొడ్డున టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను హైడ్రా అధికారులు భారీ యంత్రాలతో కూల్చి వేశారు. దీంతో నాగార్జున హైకోర్టును ఆశ్రయించడంతో కూల్చివేతలపై స్టే వచ్చింది. అయితే అప్పటికే ఎన్ కన్వెన్షన్ సెంటర్ నేలమట్టం అయింది. ఈ నేపథ్యంలోనే జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్ రెడ్డిపైనా చర్యలు చేపట్టేందుకు హైడ్రా అధికారులు రంగంలోకి దిగనున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ఇప్పటికే పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని నాదం చెరువు బఫర్ జోన్‌లో 1.5 ఎకరాల భూమిని పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆక్రమించారని ఆరోపణలు ఉన్నాయి. ఆ స్థలంలో అనురాగ్ ఇన్‌స్టిట్యూషన్స్ సంస్థ అక్రమ నిర్మాణాలు చేపట్టిందంటూ ఇరిగేషన్‌శాఖ ఏఈ పరమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనికి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తన ఫిర్యాదులో ఏఈ పేర్కొన్నారు. అయితే అనురాగ్ ఇన్‌స్టిట్యూషన్స్ సంస్థ ఛైర్మన్‌గా ఉన్న పల్లా రాజేశ్వర్ రెడ్డిపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ క్రమంలోనే తనపై కేసు నమోదు కావడంపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి కేసులు పెడుతోందంటూ తనపై నమోదైన కేసును సవాల్ చేస్తూ ఆయన హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ టి.వినోద్‌కుమార్ ధర్మాసనం చట్టప్రకారం ముందుకెళ్లాలని హైడ్రా అధికారులను ఆదేశించింది. అయితే హైకోర్టులో వాదనలకు ముందు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఉద్దేశపూర్వకంగానే తనను, అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా

2లో ▶

## మహిళా కమిషన్ కార్యాలయానికి కేటీఆర్

- ఆర్టీసీ బస్సుల్లో మహిళల ప్రయాణంపై కేటీఆర్ వ్యాఖ్యలు
- సుమోటోగా స్వీకరించిన మహిళా కమిషన్
- తనకు మహిళలపై ఎంతో గౌరవం ఉందన్న కేటీఆర్




**హైదరాబాద్** ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి సంబంధించి మహిళలపై చేసిన వ్యాఖ్యల క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం మహిళా కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఉదయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి మహిళా నేతలతో కలిసి బయల్దేరిన ఆయన ట్యాంక్ బండ్‌లోని బుద్ధభవన్‌లో ఉన్న మహిళా కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే, పోలీసులు కేవలం కేటీఆర్‌ను మాత్రమే లోపలికి అనుమతించారు. బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు, నేతలను అడ్డుకోగా వాగ్వాదం చోటు చేసుకుంది. వారు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఇదే క్రమంలో అక్కడకు కాంగ్రెస్ మహిళా నేతలు సైతం చేరుకుని పోటాపోటీ నినాదాలు చేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మహిళా లోకాన్ని కేటీఆర్ అవమానించారని ఆయన బహిరంగ క్షమాపణ చెప్పాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, ఇతర నేతలు డిమాండ్ చేశారు. బుద్ధభవన్ మహిళా కమిషన్ ఎదుట ఆందోళనకు దిగారు. పోటాపోటీ నినాదాలు, ఆందోళనలతో కార్యాలయం వద్ద ఉద్రిక్తత నెలకొనగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మహిళా నేతల మధ్య తోపులాట జరిగింది. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాలను శాంతింపచేసే ప్రయత్నం చేశారు. తెలంగాణలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ పథకంపై కేటీఆర్ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బస్సుల్లో కుట్లు, అల్లికలు, అల్లం - వెల్లుల్లి వలవడం వంటి పనులు చేసుకుంటే తప్పేంటని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. దీనిపై స్పందించిన కేటీఆర్ బస్సుల్లో కుట్లు, అల్లికలు తాము వద్దనట్లేదని, అవసరమైతే బ్రేక్ డ్యాన్సులు వేసుకున్నా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. బస్సుల్లో సీట్ల కోసం ప్రయాణికులు తన్నుకుంటున్నారని ఆర్టీసీ సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. బస్సుల సంఖ్య పెంచాలని మాత్రమే తాము కోరుతున్నట్లు స్పష్టం చేశారు.

అయితే, ఈ వ్యాఖ్యలపై మహిళా కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన మహిళా కమిషన్ ఆ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కేటీఆర్‌కు మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆ నోటీసులకు వివరణ ఇచ్చేందుకు కేటీఆర్ శనివారం మహిళా కమిషన్ ఎదుట హాజరయ్యారు. కాగా, ఇప్పటికే తన వ్యాఖ్యల పట్ల ఆయన క్షమాపణ చెప్పారు.

### కేటీఆర్ ఫాంహౌస్

## సంగతేంటి.?

### - ఎంఐఎంకు హైడ్రా భయపడుతోందా?



**హైదరాబాద్** ఎన్ కన్వెన్షన్ తోపాటు హైడ్రా కూల్చివేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రముఖ సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టాలని 2014లోనే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తుచేశారు. మరోవైపు, మాజీ మంత్రి కేటీఆర్‌పైనా విమర్శలు గుప్పించారు. పురపాలక మంత్రిగా కేటీఆర్ చేసినన్నీ తప్పులు ఎవరూ చేయలేదని రఘునందన్‌రావు విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎన్ కన్వెన్షన్‌ను కూలగొట్టలేదని, చెరువులు ఎక్కడ కబ్జా చేశారో పదేళ్లు అధికారంలో ఉన్న కేటీఆర్‌కు తెలియదా? అని రఘునందన్ రావు ప్రశ్నించారు. మాజీ మంత్రి కేటీఆర్, ప్రస్తుత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు వారి బాధ్యతలు మర్చిపోయి మాట్లాడుతున్నారని రఘునందన్‌రావు విమర్శించారు. పార్టీలనే తేడా లేకుండా ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్న అక్రమ నిర్మాణాలు కూల్చాలనీ 2010 లోనే హై కోర్టు తీర్పు ఇచ్చిందని బీజేపీ ఎంపీ గుర్తుచేశారు. కొత్తగా రేవంత్ రెడ్డి వచ్చి ఏదో చేసినట్టు ఒక డ్రామా నడిపిస్తున్నారని, రేవంత్ రెడ్డికి, హైడ్రాకు చిత్తశుద్ధి ఉంటే హైకోర్టు గుర్తించిన రెండు వేల ఐదు వందల చెరువులు కాపాడాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. అంతేగాక, ఇవాళ మీరాళం ట్యాంక్ ఉందా? అని రఘునందన్‌రావు ప్రశ్నించారు. అక్కడి ఎంఐఎం వాళ్లకి, కార్పొరేటర్లకు భయపడి హైడ్రా వెనక్కి తగ్గిందన్నారు. ఆంధ్రోళ్లు అనేక కబ్జాలు చేశారని, వాటిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వ్యాఖ్యానించారు. 2014లోనే ఎన్ కన్వెన్షన్ కూలగొట్టలని హై కోర్టు తీర్పు ఇచ్చిందని, 2014 నుంచి

2లో ▶

# ఎచ్ ఎం టి వాకో హై స్కూల్ 1999 బ్యాచ్ సిల్వర్ జుబిలీ వేడుకలు




**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** చరిత్రాత్మక ఎచ్ ఎం టి వాకో హై స్కూల్ 1999 బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జుబిలీ వేడుకలను తేదీ: 24/08/2024 న జరుపుకున్నారు, ఇది వారు పట్టా పొందిన 25 సంవత్సరాల తర్వాత జరుపుకునే ఈ ప్రత్యేక సందర్భం. 70 మంది పూర్వ విద్యార్థులు హాజరైన ఈ పునర్మిళను వాక్సన్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్‌లో నిర్వహించారు. ఇది ఎచ్ ఎం టి వాకో హై స్కూల్‌తో ఎటువంటి సంబంధం లేకపోయినా, ఈ ప్రదేశం ప్రత్యేకంగా గుర్తు చేసుకోవడానికి ఎంపిక చేయబడింది.కార్యక్రమాలు ఎచ్ ఎం టి వాకో హై స్కూల్ విద్యార్థులుగా ఉన్న రోజులకి గౌరవార్పణగా, సంప్రదాయ పాఠశాల అసెంబ్లీతో ప్రారంభమయ్యాయి. విద్యార్థుల జీవితాల్లో కీలక పాత్ర పోషించిన 20 మందికి పైగా పూర్వ గురువులు ఈ వేడుకకు హాజరయ్యారు, ఈ సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు. పూర్వ విద్యార్థులు తమ పూర్వోపాధ్యాయులతో మళ్లీ కలుసుకుని, తమ పాఠశాల జ్ఞాపకాలను తిరిగి గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తరువాత విద్యార్థులు తమ పూర్వోపాధ్యాయులను సత్కరించి, పాఠశాల రోజులలో పొందిన విలువైన మార్గదర్శకత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ,టీచర్ కు గ్రూప్ ఫోటో మెమోంటోను అందజేశారు.సాయంత్రం టీ ,అల్పాహార కార్యక్రమం జరగగా పూర్వ విద్యార్థులు, గురువులు పాత స్నేహాలను పునరుద్ధరించుకుంటూ, తమ ఎచ్ ఎం టి వాకో హై స్కూల్ కాలాన్ని గుర్తు చేసుకున్నారు.సిల్వర్ జుబిలీ వేడుకలు విజయవంతంగా ముగిశాయి, ఈ పాఠశాలలో ఉన్న సమయంలో ఏర్పడిన బంధాలు మరియు విద్యార్థుల జీవితాలపై దీర్ఘకాలంగా ప్రభావం చూపిన సాంఘిక విలువలను ఆవిష్కరించాయి.

# ఎస్సి కృష్ణారెడ్డి 57వ జయంతి కార్యక్రమంలో నివాళులర్పించిన

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ మాజీ సర్పంచ్ కీర్తిశేషులు ఎస్సి కృష్ణారెడ్డి 57వ జయంతి కార్యక్రమంలో నివాళులర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కృషి స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకకలు రాధ కృష్ణ వేశాధారణ లో చిన్నారులు





**కుత్బుల్లాపూర్ ఆగస్టు 24(తెలంగాణ కిరణం ప్రతినిధి):** సూరారం కాలనీ కృషి హై స్కూల్ లో కరస్పాండెంట్ పి. శ్యామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు ముద్దులొలికే గోపికమ్మల వేషధారణలో ఆకట్టుకున్నారు. పాఠశాలలో చిన్ని కృష్ణులు ఉట్టి కొడుతూ సందడి చేశారు.ఈ సందర్భంగా కరెస్పాండెంట్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ పిల్లల కల నైపుణ్యాలను అభినందిస్తూ రానున్న రోజుల్లో విద్యార్థులు పై చదువులు చదువుకోని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హజరైన



**జోగులమ్మ గద్వాల జిల్లా ఆగస్టు 24 ( తెలంగాణ కిరణ్ )** అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు ఆర్.కిషోర్ గట్టు మండలం మాచర్ల గ్రామానికి చెందిన (ప్రకాష్ %ఔజుణూ% సృజన ) ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశార ఈ కార్యక్రమంలో టీచర్ మోహన్ ,ఆనంద్ బిసన్న , రవి గారు,విజయ్ నవీన్ గారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**జగిత్యాల రూరల్ ఆగస్ట్ 24 (తెలంగాణ కిరణం విలేకరి):** జగిత్యాల రూరల్ మండలంలోని విజ్ఞాన్ యుపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను విద్యార్థి విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థి విద్యార్థులచే గోపాలకృష్ణ ,గోపికల వేషాధనలో చిన్నారులు అద్భుతంగా తయారై ఆహుతలను అల్లరింపజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చిన్నారులు సంస్కృతి అక్రమాలను నిర్వహించారు. అనంతరం కరస్పాండెంట్ రవీందర్ రావు మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు ఉద్భవించినటువంటి శ్రీకృష్ణాష్టమిని మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలో కోలాహలంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఈ ఉత్సాహానికి ఆప్యాయతకు మారుపేరుగా నిలుస్తున్న శ్రీకృష్ణాష్టమి అత్యంత భక్తిశ్రద్ధలతో కుటుంబసభ్యులతో ఆనందోత్సవాల మధ్య నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థుల్లో భక్తిభావాలను పెంపొందించడానికై మరియు చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని చరిత్ర తెలియ జేయానికై పాఠశాలలో నేడు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించడం జరిగినదని ప్రత్యేకంగా శ్రీకృష్ణుడికి ఇష్టమైన వేద్యాలను సమర్పించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీకృష్ణుని గోపికల వేషాధారణలతో విచ్చేసి పండుగ వాతవర్ణాన్ని రెట్టింపు చేశారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి నందగోపాల ఓ నందగోపాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినులు లింగమ్మ, రజిత, మల్లీశ్వరి ,పావని , ఆయా రామక్క , పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవల్లి మండల పరిధిలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ హై స్కూల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**జోగులాంబ గద్వాల, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం) :** చిన్ని చిన్నిగోపికలు చిన్ని చిన్నికృష్ణులు రంగురంగుల వేషధారణలో చిన్నారులు చూడ ముచ్చటగా కనిపించారు. గోపికలు కృష్ణులు కలిసి నృత్యాలు ప్రదర్శించడం, ఉట్టి కొట్టడం గోపికలు కృష్ణులు కలిసి ఉయ్యాలలు ఊగటం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి అంటే ఏమిటి అంటే శ్రీకృష్ణ జన్మించిన అష్టమి రోజున జన్మించినందుకు గాను ప్రతి సంవత్సరం అష్టమి రోజున శ్రీకృష్ణ అష్టమి జరుపుకుంటామని ఇంకొన్ని ముఖ్యమైన విషయాలు చిన్నారులకు తెలియపరిచారు. చిన్నారులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీ వీర శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రధానోపాధ్యాయు రాలు సంధ్య శ్రీనివాస్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసన్న మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని అలరించి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియపరచుకున్నారు.

# అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆద్వర్యంలో 62వ రోజు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ, ఆగష్టు 24, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 62వ రోజు సందర్భంగా మల్లవేని బన్నీ జన్మదినాన్ని పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు మరియు రాచమల్ల సాయి మల్లిక్ గారి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించిన సహకారంతో మరియు శాశ్వత దాత నాగుబోతు రవీందర్ జ్యోతి(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ, కూరగాయల శన్రాయ్ మౌర్య, కొండ కనుకయ్య కళావతి, గార్ల సహాయంతో ఈ రోజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 80మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు ఏద్దండి రాజు అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎద్దండి రాజు, తోట రాజేష్, తోట రాము, కొడిముంజ చందు, మల్లవేణి బన్నీ, తదితరులు పాల్గొన్నారు,

# కేటీఆర్ ఫాంహౌస్ సంగతేంటి.?

ఈ కన్వెన్షన్ పై వచ్చిన ఆదాయాన్ని హీరో నుంచి ముక్కు పిండి వసూలు చేయాలని డిమాండ్ చేశారు రఘునందన్ రావు. కేటీఆర్ పదేళ్లు మున్సిపల్ మంత్రిగా పని చేశారని, ఆయన తీసుకున్న చర్యలు ఎంటని రఘునందన్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇళ్లు లేవా?, హరీశ్, కవిత, కేటీఆర్‌కు 111 జీవో పరిధిలో ఆస్తులు లేవా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని ఎందుకు కాపాడుతున్నారని, ముందు ముగ్గురు ఇళ్లు కులగొట్టాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్ కూలగొట్టడానికి రేవంత్‌కు భయమెందుకని నిలదీశారు.

# పల్లాపై చర్యలు.. హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు

ఎంత కక్షపూరితంగా వ్యవహరించినా తాను మాత్రం చట్ట ప్రకారమే నడుచుకుంటానని ఎమ్మెల్యే పల్లా స్పష్టం చేశారు. అనురాగ్ యూనివర్సిటీ నిర్మాణానికి చట్ట ప్రకారం అన్నీ అనుమతులు తెచ్చుకున్నానని పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. 2024 ఆగస్టు 22వ తేదీన ఇరిగేషన్ ఇంజినీర్ అనురాగ్ విశ్వవిద్యాలయాన్ని పరిశీలించారని ఆ తర్వాతి రోజు గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు నాదం చెరువు బఫర్ జోన్‌లో ఉన్నాయంటూ ఫిర్యాదు చేశారని చెప్పారు. దానిపై తమకు కనీస సమాచారం అడగకుండా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గాయత్రి ట్రస్ట్, అనురాగ్ సంస్థలు గత 25 ఏళ్లల్లో అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపట్టలేదని తెలిపారు. గతంలో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు కలిసి పరిశీలించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో లేవని ఎన్‌వోసీ కూడా ఇచ్చారని గుర్తు చేశారు. 2018లో అప్పటి మేడ్చల్ కలెక్టర్ జిల్లాస్థాయి కమిటీ వేసి పరిశీలించిన తర్వాతే ఎన్‌వోసీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, ఫైర్ డిపార్ట్‌మెంట్, ఎయిర్‌పోర్ట్ అథారిటీలు అన్నీ ఎన్ఓసీలు ఇచ్చాయని తెలిపారు. అప్పటి హెచ్ఎండీఏ కమిషనర్ అన్ని శాఖల అనుమతులు పరిశీలించిన తర్వాతే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారని చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ సర్కార్ తనపై, తన సంస్థలపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. జనగామలో వ్యక్తిగతంగా తనపై 4 కేసులు, హైదరాబాద్‌లో 2 కేసులు పెట్టారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అనురాగ్ యూనివర్సిటీపై అన్ని శాఖలతో రోజూ సోదాలు చేయిస్తున్నారని ఆరోపించారు. ఏమీ దొరక్కపోవడంతో 2017లో అనుమతులు ఇచ్చిన ఇరిగేషన్ అధికారులపై ఒత్తిడి తెచ్చి తనపై మరో కేసు పెట్టించారని అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎంత వేధించినా చట్ట పరిధిలో న్యాయం కోసం పోరాటం చేస్తానని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# విస్డం పాఠశాలలో.. ముందస్తు "శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు"

## - ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల వేషాధరణ



**వేములవాడ, ఆగష్టు 24, (తెలంగాణ కిరణం విలేకరి):** వేములవాడ పట్టణంలోని విస్డం చిల్డ్రన్స్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషాధరణ ధరించి, ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి.ఈ వేడుకల్లో విద్యార్థుల వేషాధరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# తాత్కాలిక ఉద్యోగుల చేతికి లక్షలాది రూపాయల కౌంటర్

## - రాజన్న ఆలయంలో అధికారుల నిర్వాకం

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రోజుకో లీలలు బయటపడుతున్నాయి. లక్షలాది రూపాయల కౌంటర్ ను తాత్కాలిక ఉద్యోగులకు అప్పగించడం లో ఆంతర్యం ఏమిటని భక్తులు ప్రశ్నిస్తున్నారు.డిసిఆర్ రాయడంలో అవకతవకలు జరిగితే బాధ్యులు ఎవరు. పట్టించుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్య సమాధానం చెప్తున్నారు.దేవాలయ సొమ్మును కాపాడుకోవాల్సిన బాధ్యత రాజన్నదే. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# ఓంజెండాలో ఇళ్ల కూల్చివేతలు

**కుత్బుల్లాపూర్** సుభాష్ నగర్ డివిజన్ సురారం ఓంజెండా వద్ద డబుల్ రిజిస్ట్రేషన్ ప్లాట్ లో అక్రమంగా ఇళ్లు నిర్మిస్తున్నారని మొదటి యాజమాని పిర్యాదు చేసారు. ఈ నేనధ్యంలో సదరు ఇళ్లను కూల్చివేసి సంబందిత ఓనర్స్ కు ప్లాట్ ను అప్పగించాలని కోర్టు జిహెచ్ఎంసి కి సూచించింది. కోర్టు ఉత్తర్వుల మేరకు జిహెచ్ఎంసి సిబ్బంది అక్రమనిర్మాణాన్ని జెసిబిల సహాయంతో కూల్చివేసారు. పోలీసుల ప్రొటెక్షన్ సహయంతో అధికారులు అక్రమనిర్మాణాన్ని నేల కూల్చుతున్నారు. ఈ నేపధ్యంలో అధికారులు, స్థానికుల మధ్య వాగ్వదం జరిగింది. అక్కడ ఉద్రిక్తత నెలకొంది.

# కామారెడ్డి నగరంలో దొంగల హల్ చల్

**కామారెడ్డి** పట్టణంలోని అశోక్ నగర్, శ్రీరామ్ నగర్, స్నేహపురి, విద్యానగర్, కాకతీయ నగర్, వివేకానంద కాలనీల్లో తొమ్మిది ఇండ్లలో చోరీ జరిగింది. ఇంటి తాళాలు పగలగొట్టి 8 తులాల బంగారం, 30 తులాల వెండి, 1లక్షా 20వేల నగదు దుండగులు ఎత్తుకెళ్లారు. సీసీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ రహదారిపై కిలోమీటర్లు మేర నిలిచిన వాహనాలు

**నెల్లూరు** నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం చౌట పాలెం సమీపం లో తెల్లవారు జామున జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. దీంతో వాహనాల రాక పోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కిలోమీటర్లు మేర వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి.

ఉద్యోగులు,స్కూల్స్, కాలేజీ లకు వెళ్ళేసమయం కావడం తో మరింత ట్రాఫిక్ ఏర్పడింది. ప్రమాద ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# సత్యదేవుడిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

**కాకినాడ** అన్నవరం సత్యదేవుని ఆలయానికి విచ్చేసిన హై కోర్టు న్యాయమూర్తి జగడం సుమతి దంపతులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఇఓ రామ చంద్ర మోహన్, అర్చకులు, అనంతరం ప్రత్యేక పూజలు చేసి దర్శనం చేసుకున్న హైకోర్టు జడ్జి వేద ఆశీర్వచనం అనంతరం ఈఓ రామచంద్రమోహన్ జడ్జికి శేషవస్త్రం కప్పి స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

# మేమున్నాం.. నిరుపేదలకు అండగా..

## - క్రీ.శే వెదిరె పూలమ్మ గారి జ్ఞాపకార్థకంగా.. ముత్యాలమ్మ తల్లికి నూతన గుడి నిర్మాణం

**మునుగోడు, ఆగస్టు 24, (తెలంగాణ కిరణం విలేకరి):** క్రీ.శే. శ్రీ "వెదిరె పూలమ్మ ఫౌండేషన్" ద్వారా ఎంతోమంది నిరుపేదలకు "మేమున్నాము.. మీకు "అండ"గా, అంటూ.. ఎంతోమంది మన్ననలను పొందుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలను "వెదిరె పూలమ్మ ఫౌండేషన్" నిర్వహిస్తుంది. ఈ క్రమంలో వెదిరె వారి సొంత స్వస్థలం ఐన నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని కొంపల్లి గ్రామం. ఈ గ్రామంలో 4వందల సంవత్సరాల చరిత్ర కలిగిన మాదిగ కులస్తుల ముత్యాలమ్మ తల్లికి గుడి లేకపోవడం బాధాకరమని, పలువురి విన్నపలను విని, వెదిరె పూలమ్మ గారి జ్ఞాపకార్థకంగా, వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ద్వారా ముత్యాలమ్మ తల్లికి నూతన గుడిని నిర్మించి, గురువారం రోజున అమ్మవారిని ప్రతిష్టించి, గ్రామ మాదిగ వారి కళ్ళల్లో ఆనందాన్ని నింపారు. ఇట్టి శుభకార్యాన్ని మొదలెట్టిన వెదిరె మేఘా రెడ్డి గారికి, వెదిరె శ్రీనివాస్ రెడ్డి గారికి, వెదిరె విజేందర్ రెడ్డి గార్లకి, మా మాదిగల కుటుంబాల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెల్పుతూ, నిరుపేదలకు అండగా.. "వెదిరె పూలమ్మ ఫౌండేషన్" ఉంటుందని, అది "నిరుపేదలకు భరోసా" అంటూ వెదిరె పూలమ్మ ఫౌండేషన్ వర్ధిల్లాలంటూ.. గ్రామ మాదిగల కుల పెద్దలు, మహిళలు





అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాదిగ కులస్తులతోపాటు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డీసీసీబీ ఛైర్మన్‌కు ఘన సన్మానం



**పెబ్బేరు, అగస్టు 24, తెలంగాణ కిరణం:** ఉమ్మడి పాలమూరు జిల్లాకు నిన్న ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డ నూతన డిసీసీబీ చైర్మన్ మామిళ్ల పల్లి విష్ణు వర్ధన్ రెడ్డి గారిని శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి గారి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కారించి, అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నరసింహా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవారత్న పురస్కార ప్రధా నోత్సవము

**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 24, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** భారతరత్న మదర్ థెరిస్సా జయంత్యోత్సవాన్ని పురస్కరించుకుని, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాదాపూర్ డివిజన్ పరిధిలో గల స్వాతి హైస్కూల్ లో, కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పుష్పంజలి ఘటించి, కొవ్వొత్తులు వెలిగించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య దేవారెడ్డి విజయలక్ష్మి (హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి "ఈ సమాజంలో మానవసేవే మాధవసేవగా భావించి, సేవలందిస్తున్న కర్మయోగులైన సత్యసాయి సేవా సంస్థలకు చెందిన దుగ్గిరాల సత్యప్రకాష్, శ్రీమతి దుగ్గిరాల సుజాత దయాసాగర్, అలాగే తపస్వి అనాధ శరణాలయానికి సంబంధించిన శాంతి, సాయినేత్ర ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మూగల రఘునందన్ రెడ్డి, రోటరీక్లబ్ అధ్యక్షురాలు శశిరేఖ లకు మదర్ థెరిస్సా సేవారత్న పురస్కారాలు (శాలువ, జ్ఞాపిక, పగిడి, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం ముఖ్య అతిథి ఆచార్య దేవ రెడ్డి విజయలక్ష్మి మాట్లాడుతూ, "తన సామాజిక సేవల ద్వారా ప్రపంచ స్థాయి గుర్తింపు పొంది, తన వ్యక్తి గత జీవితాన్ని త్యాగం చేసి, కష్టాలలో ఉన్న వారిని వెతికి మరీ సహా యమందించి, అమ్మగా మారింది. మదర్ థెరిస్సా 1910 ఆగస్టు 26న యుగోస్లేవియాలో జన్మించింది. ఆమె అసలు పేరు 'అగ్నస్ గోన్సా బొజాక్షు. మదర్ థెరిస్సా తండ్రి యితరులకు సేవ చేయడంలో ముందుండేవారు. తండ్రి సేవాతత్వాన్ని పుణికి పుచ్చుకున్న ఆమె 12 యేళ్ళ వయసులోనే సేవలకు అంకితమైనది. తన 18వ యేట సిస్టర్స్ ఆఫ్ లోరేటొ సంఘంలో చేరింది. ఆ సంస్థకు చెందిన కోల్ కత్త లోని ఒక స్కూల్ కు 1937 మే 4న టీచర్ గా వచ్చారు. కోల్ కత్తా లోని మురికి వాడలలోని ప్రజల దయనీయ పరిస్థితులను చూచి చలించిపోయారు. దీంతో ఉపాధ్యాయిని ఉద్యోగానికి రాజీనామా చేసి, మానవసేవకు శ్రీకారం చుట్టారు. అనాధల కోసం పాఠశాలను ఏర్పాటు చేసినా వారి పోషణకు తగిన నిధులు లేకపోవడంతో కోల్ కత్తా వీధులలో జోలె పట్టి నిధులు సమకూర్చి వారి కడుపు నింపారు. ఆమె సేవా నిరతిని గుర్తించిన ఎందరో మహానుభావులు ముందుకు వచ్చి సాయంగా నిలిచారు. ఆర్థికంగా ఆ స్కూల్ కు నిధులు చేకూరడంతో 1950లో 'మిషనరీ ఆఫ్ ఛారిటీ' ఏర్పాటు చేసి ఆ సంస్థ ద్వారా దాదాపుగా 45 సంవత్సరములు ఎందరో ఆభాగ్యులకు, పేదలకు, చిన్నపిల్లలకు, రోగులకు, కుష్టువ్యాధి గ్రస్తులకు అనేక అనాధ శరణాలయాలు, ధర్మ శాలలు, కుష్టువ్యాధి గ్రస్తులకు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి అందరికి సేవలు అందించారు. మదర్ థెరిస్సా కు 1951లో భారత పౌరసత్వం లభించింది. ఆవిడ అందించిన నిరుపమాన సేవలకు గుర్తింపుగా 1979లో ప్రపంచంలోనే అత్యున్నత పురస్కారమైన 'నోబెల్ శాంతి బహుమతి' లభించింది. భారత ప్రభుత్వం 1980లో మనదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్నతో సత్కరించింది. ఆమె సేవలు కేవలం భారత్ కు మాత్రమే పరిమితం కాలేదు. ఆసియ, ఐరోపా, ఆఫ్రికా, రోమ్, టాంజానియా, ఆస్ట్రేలియాలకు సహితం ఆవిడ సేవలను విస్తరించారు. అనారోగ్యంతో బాధపడుతూ దయనీయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకున్న దేవత. ముట్టుకుంటే ఆ రోగం తమకు ఎక్కడ అంటుకుంటుందోనని కుటుంబ సభ్యులు సైతం రోడ్డున పడేసిన రోగులు ఆమె సేవలతో కోలుకున్నారు. లక్షలాది మంది ప్రజలు, ప్రముఖ వ్యక్తులు, ప్రభుత్వాలు, సంస్థలు ఆమెను కీర్తించినప్పటికి కొన్ని విమర్శలను కూడా ఎదుర్కొని వాటికి తమ సేవలతో సమాధానము చెప్పారు. 1952లో కోల్ కత్తాలో ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలతో 'హోమ్ ఫర్ డైయింగ్' ను ప్రారంభించారు. పాడుబడిన హిందూ దేవాలయాన్ని పేద ప్రజల ధర్మశాలగా మార్చి దానికి 'కాళీఘాట్ పరిశుద్ధ హృదయ నిలయం - 'నిర్మల్ హృదయ్' గా పేరు పెట్టారు. ఈ నిలయానికి వచ్చే వారికి వైద్య సహాయాన్ని అందించి వారి నమ్మకాల ప్రకారము ఆచార కర్మలను అనుసరించి గౌరవంగా చనిపోయే



అవకాశం కల్పించారు. ముస్లిములకు ఖురాన్ చదివేవారు. హిందువులకు గంగా జలం అందించే వారు. క్యాథలిక్స్ కు వారి ఆచారం ప్రకారం అంత్యక్రియలు జరిపించి, వారు నమ్ముకున్న మతాచారాలను గౌరవించి, వారి ఆత్మలకు శాంతి చేకూర్చారు. ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. నేటి యువత ఆవిడ యొక్క సేవా తత్పరతను ఆదర్శంగా తీసుకుని, సేవాభావం అలవర్చుకోవాలి. అవార్డు గ్రహీతలు మరింతగా బాధ్యతతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ యువతలో స్ఫూర్తిని నింపాలి. మిమ్మల్ని చూసి ఇతరులు కూడా సేవా కార్యక్రమంలో పాల్గొని, ఆపన్నులకు అభాగ్యులకు సేవ చేసి తరించాలని కోరుకుంటున్నారు. గీతాచార్యులు చెప్పినట్టుగా "కర్మయోగులనగా స్వచ్ఛందసేవా సంస్థ సభ్యులే" అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాగం మల్లికార్జున యాదవ్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కొత్తపల్లి కోటేశ్వరరావు, వి. ఫణికుమార్, మూర్తి, వాణి సాంబశివరావు, డాక్టర్ బి సి రామన్న, పాకాలపాటి శ్రీనివాస్, కృష్ణా రావు మొదలగువారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన గౌడ సంఘం నాయకుడు ఎన్.ఆర్.జి




**పెబ్బేరు, అగస్టు 24, (తెలంగాణ కిరణం):** పెబ్బేరు మండల కేంద్రం గౌడ సంఘానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎన్.ఆర్.జి శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. వనపర్తి అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతూ ప్రజాక్షేత్రంలో ఉంటున్న ఎమ్మెల్యే నాయకత్వంలో పనిచేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, నాయకులు తిరుపతయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, యాపర్ల రామ్ రెడ్డి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్న "భారతి" శిష్యులు





**మాదాపూర్, ఆగష్టు 24, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** అన్నమాచార్యుల వారి సంకీర్తనలను, తత్వాన్ని ప్రచారం చేసే నిరంతర యజ్ఞంలో భాగంగా పద్మశ్రీ డా.శోభారాజు ఆధ్వర్యంలో ఆగష్టు 24వ తేదీన "అన్నమ స్వరర్చాన" లో భారతి కూచిపూడి డాన్స్ అకాడెమి విద్యార్థులు జి. సాయిహర్షిత, సి. హెచ్ .గోహిత శ్రీదేవి, ఎ.పి. శోడశి, ఎ.నిర్విఘ్న, ఆర్.బహుళిక, బి.వెంకట శ్రావ్య, ఎ. సంయుక్త, నిఖిత, డి. జైష్ణవి, బి.భువన, లేఖ్యశ్రీ బృందం "మహా గణపతిం", "దశావతారం శబ్దం", " మరకతమణి", "మూషిక వాహన", " సతులార చూడరే శ్రావణ బహులాష్టమి", " చక్కని తల్లికి" , " రామాయణ శబ్దం", " నారాయణీయం", "పరమ పురుషుడు" "కొలువైతివా రంగశాయి" వంటి చక్కని నృత్య గతులు ప్రదర్శన చేసి ప్రేక్షకులను అలరించారు. పద్మశ్రీ డా. శోభారాజు నేతృత్వంలో ఈ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానంతరం కళాకారులను సత్కరించారు. అనంతరం మంగళ హారతి అందించి, అందరికీ తీర్థ, ప్రసాదాలను అందజేయండంతో కార్యక్రమం ముగిసింది.

# కాకతీయ స్కూల్లో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు





**జమ్మికుంట, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట పట్టణంలోని, కాకతీయ విద్యాసంస్థలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, పండుగల సంస్కృతిని ప్రతిబింబిస్తూ, కృష్ణాష్టమి జన్మదినాన్ని పురస్కరించుకొని, ముందస్తు వేడుకలను, శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్ రావు హాజరయ్యారు. చిన్న పిల్లందరూ బాల కృష్ణుడు, గోపికల వేష ధారణతో, తమ ముద్దు ముద్దు మాటలతో, చూపరులను ఆకర్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో అలరించారు. శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు దశావతారాల ప్రదర్శన కన్నులకు కట్టినట్లు చూపించారు. రాధాకృష్ణులుగా చిన్నారులు సందడి చేశారు. భగవద్గీతా పఠనం చేయించారు. పండుగ సంప్రదాయంలో భాగంగా, కోలాటం ఆడి, ఉత్సాహ భరితంగా ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. కాకతీయ ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలియచెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో, అప్పుడు ఆ ధర్మాన్ని పునరుద్ధరించటానికి నన్ను నేను సృష్టించుకుంటానని శ్రీకృష్ణుడు అర్జునిడికి తెలిపాడని అన్నారు. భారతయుద్ధంలో పాండవుల పక్షాన ఉండి, ధర్మాన్ని గెలిపించి, అధర్మంగా వ్యవహరించిన కౌరవుల ఓటమికి కీలకపాత్ర వహించాడని తెలిపారు. భూలోకం లో ధర్మం గతితప్పినప్పుడు శ్రీకృష్ణపరమాత్ముడు అవతరించాడని, పురాణాల ద్వారా తెలుస్తుందన్నారు. శ్రీకృష్ణాష్టమి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో, కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బదిలీ పై వెళ్తున్న అగ్రికల్చర్ ఎఈఓ కు సన్మానం



**జమ్మికుంట, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట అగ్రికల్చర్ ఆఫీసర్ ఎఈఓ లక్ష్మణ్ బదిలీ పై వెళ్తున్న సందర్భంగా, జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ కుమార్ ఘనంగా సన్మానించాడు. ఈ కార్యక్రమంలో, కార్యదర్శి రవీందర్, మరియు డైరెక్టర్లు , పలువురు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోటస్ పాండ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు





**జమ్మికుంట, ఆగస్టు24 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట పట్టణంలోని, లోటస్ పాండ్ పాఠశాలలో, శనివారం రోజున, కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను వారి తల్లిదండ్రులు కృష్ణ, గోపిక వేషధారణలో రెడీ చేసి, పాఠశాలకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు, శ్రీకృష్ణుని విగ్రహానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి, కార్యక్రమం ప్రారంభించారు. కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, డైరెక్టర్ నడిపెల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో, కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకుంటామని, కృష్ణుడి పుట్టినరోజు చాలా మంచి రోజు అని తెలిపారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో, గోపిక, కృష్ణ వేషధారణలోని పిల్లలు నృత్యాలు తల్లిదండ్రులను అలరించాయి. ఆ తర్వాత ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం అందరిని ఆనందింపజేసింది. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

- వైరల్, డెంగ్యూ పట్ల అశ్రద్ధ వహించకండి
- విష జ్వరాల రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు మెరుగుపచాలని ఆదేశాలు
- హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్



**హుజూరాబాద్, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం విలేఖరి) :** కరీంనగర్ జిల్లాలో, డెంగ్యూ, విష జ్వరాలు విపరీతంగా పెరుగుతున్నందున, హుజూరాబాద్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ దవాఖానలో సౌకర్యాలు మెరుగుపరిచి, అప్రమత్తంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, సౌకర్యాలు మెరుగుపరిచేందుకు, జమ్మికుంట ఆసుపత్రికి 15 లక్షలు, హుజూరాబాద్ ఆసుపత్రికి 15 లక్షలు కలిపి 30 లక్షలు ఇప్పటికే మంజూరు చేశామని, రాబోయే రోజుల్లో, మరింత నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి చేస్తామని తెలిపారు. విష జ్వరాలు అధికంగా వ్యాపిస్తున్నందున, ప్రజలందరూ తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ దవాఖానకు వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే ఆదేశించామని వారు తెలిపారు.

# గార్డియన్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**- చిన్నారులు కృష్ణుడు, గోపికల వేశాధారణ తో అలరించారు**

**- కృష్ణుడి భక్తుడు గట్టు రాజు ఆధ్వర్యంలో ఉచిత అన్నదానం ఏర్పాటు**



**జమ్మికుంట, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం విలేఖరి) :** సోమవారం రోజున రానున్న కృష్ణాష్టమిని పురస్కరించుకొని, ముందస్తుగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని, కొత్తపల్లిలో గల సాహితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, నిర్వహించబడుతున్న గార్డియన్ పాఠశాలలో, శనివారం రోజున కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పిల్లలందరూ కృష్ణుడు, గోపికల వేషధారణతో అలరించారు. చిన్నారుల ఆటపాటలతో పాఠశాల మొత్తం సందడి నెలకొంది. దీనిలో భాగంగా, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేసి, పిల్లల చేత ఉట్టి కొట్టించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్ మాట్లాడుతూ, పిల్లలందరికీ చిన్నతనం నుండే సంస్కృతీ సాంప్రదాయాలను అలవార్చి, ప్రజలంతా సమానమనే భావనను కల్పించినట్లయితే, దేశంలో ఎటువంటి మతపరమైనటువంటి అల్లర్లు జరగవు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా, పాఠశాలకు హాజరైన 200 మంది విద్యార్థులకు, కృష్ణుడి భక్తుడు గట్టు రాజు ఆధ్వర్యంలో, ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న స్నేహితుడికి బాల్య మిత్రుల భరోసా

**- పెరాలసిస్ తో బాధపడుతున్న మిత్రుడికి కు ఆర్థిక సహాయం అందించిన స్నేహితులు**



**(గోదావరిఖని) ఆగస్టు 24 తెలంగాణ కిరణం విలేఖరి:** కష్టాల్లో ఉన్న స్నేహితుడికి బాల్య మిత్రులు భరోసా కల్పించారు. రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ (1986- 87) సంవత్సరానికి చెందిన 10వ తరగతి స్నేహితులు పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న తమ తోటి మిత్రుడు మొత్కూరి నాగెందర్ (సొన్నాయిల) కి వైద్య సహాయ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించారు. ఒక్క తల్లి కడుపులో పుట్టకపోయినా, ఒకే తరగతి గదిలో కలిసి కూర్చొని చదువుకున్న బాల్య మిత్రులంతా కలిసి వాళ్లలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకోవడంలో ముందుంటున్నారు. ఆస్ట్రేలియా నుండి వచ్చిన రాజబాబు, 10వేల రూపాయలు, ఒక క్వింటల్ బియ్యం, కందుల పోషం 2వేల రూపాయలు, డి.శ్రీనివాస్ 25 కిలోల బియ్యంను లింగాపూర్ లోని తన స్నేహితుడి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టాల్లో ఉన్న సమయంలో ఆదుకునే మిత్రులు అండగా ఉండడం ఎంతో భరోసాను కల్పిస్తుందని అన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న తన స్నేహితుడికి ధైర్యాన్ని కల్పించారు. ప్రతి ఒక్కరు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుని సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తూళ్ల రాజనర్సయ్య, కత్తెరమల్ల రమేష్, కందుల సత్యనారాయణ ,రాపోలు రవిందర్ రావ్, సాదుల రమేష్, పానిగంటి సత్యనారాయణ, హఫీజ్, అర్శనపల్లి రాజయ్య, ఐతె సత్యనారాయణ, అబ్దుల్ తఖి, భూమేష్, సారయ్య, ఉప్పుల్రావ్, వెంకటేష్ ,శ్రీరాములు, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ బిల్డింగ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**- కస్తూర్బా హాస్టల్ లో చదువుకుంటున్న విద్యార్థులకు మంచి భోజనం వసతులు కల్పించాలి**

**- కుందనపల్లి కస్తూర్బా ఇంటర్ మీడియేట్ అకడమిక్ బ్లాక్ విద్యార్థులకు చదువుకోవడానికి తగిన సౌకర్యాలు సమకూర్చండి**

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్**



**(గోదావరిఖని) ఆగస్టు 24 తెలంగాణ కిరణం విలేకరి:** అంతర్గా మండలం కుందన పల్లి గ్రామంలో ప్రభుత్వ కస్తూరిబా ఎస్ ఎస్ ఏ నిధుల నుండి ఇంటర్మీడియట్ అకాడమిక్ బ్లాక్ బిల్డింగ్ను ను 2.05 కోట్లతో ప్రారంభించిన మాన్యశ్రీ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ విద్యార్థులను పలకరించి పలు విషయాలపై ఆరా తీయడం జరిగినది. వసతి గృహంలో అందే సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా లేదా ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే నాకు తెలియజేయండి అని ఉదయం టిఫిన్ మధ్యాహ్నం లంచ్ సాయంత్రం డిన్నర్ పెడుతున్నారా లేదా అని అడుగుతూ వారానికి నాలుగు రోజులు ఎగ్గు అందిస్తున్నారా లేదా ప్రతి సండే పండ్లు అందిస్తున్నారా లేదా అనే విషయాలపై ఆరా తీస్తూ హాస్టల్లో ఉండే విద్యార్థులకు అందే పలు సౌకర్యాలు తప్పకుండా అందజేయాలని సదరు వార్డెన్ కి ఆదేశాలు జారీ చేయడమైనది. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తించవద్దని హాస్టల్లో ఉండే విద్యార్థులు చదువుకోవాలని ఆలోచనతో తల్లితండ్రులకు దూరంగా ఉంటూ ఇక్కడ చదువుకుంటున్నారని వారికి తగిన సౌకర్యాలు సమకూర్చే బాధ్యత మనదేనని ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్ తో మాట్లాడుతూ విద్యార్థులందరినీ ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు అంతర్గ్రామ్, మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రధాన నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షుల తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాద ప్రసాద్ కు డాక్టరేట్



**(గోదావరిఖని) ఆగస్టు 24 తెలంగాణ కిరణం విలేకరి:** చైతన్య డీమ్డ్ టు బి యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో స్టడీ ఆఫ్ ఎన్హాన్స్ అట్రిబ్యూట్ బేస్డ్ ఎన్క్రిప్షన్ అండ్ క్రిప్టోగ్రఫీ మెథడ్స్ ఫర్ క్లౌడ్ కంప్యూటింగ్ అనే అంశంపై ప్రొ.యమ్. జగదీశ్వర్ పర్యవేక్షణలో మాద ప్రసాద్ పరిశోధన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కులపతి డా. సి.హెచ్.వి.పురుషోత్తమ్ రెడ్డి మాద ప్రసాద్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. సాత్విక రెడ్డి, రీసర్చ్ డీన్ ఆచార్య టి.క్రిస్టాఫర్, రిజిస్ట్రార్ ఆచార్య రవీందర్, డీన్ సైన్స్ ఆచార్య యమ్. సుందర్ రామ్, కంట్రోలర్ ఆఫ్ ఎక్జామినేషన్స్ ఆచార్య యమ్.జగదీశ్వర్, ఇతర అధ్యాపకులు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాదె రాంబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలసిన పేరెంట్స్ కమిటీ సభ్యులు



**(గోదావరిఖని) ఆగస్టు 24 తెలంగాణ కిరణం విలేకరి:** ఎస్సీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నూతన పేరెంట్స్ కమిటీ సభ్యులు శనివారం రోజు రామగుండం ఎమ్మెల్యే మక్కర్ సింగ్ ప్రేమ పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ వైస్ చైర్మన్ బాదే క్రాంతి ప్రధాన కార్యదర్శి దుర్గం మురళీధర్ సెక్రెటరీ సంకే సతీష్ మరియు ట్రెజరర్ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ కు అధిక ప్రాధాన్యత


**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతను పెంపొందించాలి**

**- వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు**

**- 355 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం వచ్చే జూలై నాటికి పూర్తి చేయాలి**

**- రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**(గోదావరిఖని) ఆగస్టు 24 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి పాల్గొన్నారు రామగుండం వైద్య కళాశాల ఏర్పాటు, జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రస్తుత ఆసుపత్రికి ఉన్న అవసరాలు మొదలగు అంశాలను జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందూ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత మెరుగ్గా అందే దిశగా వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ చాలా వరకు మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య కాంట్రాక్టర్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మేర పారిశుధ్య కార్మికులతో ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యంలో గణనీయమైన మార్పు రాని పక్షంలో అవసరమైతే కాంట్రాక్టర్ ను కూడా రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తించే తీరును నిరంతరం పర్యవేక్షించాలని, రోగులతో, వారి సహాయకులతో సిబ్బంది ఓపికతో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల పనితీరును ప్రతి వారం రివ్యూ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ లకు ప్రత్యేక విధులను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

రామగుండం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి నిర్మాణ భవనం సకాలంలో పూర్తి చేయాలని, వచ్చే జులై నాటికి ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో రోగులకు అందించే నాణ్యమైన వైద్యంతో పాటు వారితో సిబ్బంది ప్రవర్తన తీరు కూడా ముఖ్యమని అన్నారు. పారిశుధ్య అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, దానికి అనుగుణంగా ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రి సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ రీనోవేషన్ , లేబర్ రూమ్ విస్తరణ, పేమెంట్ రూం ల విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ప్రజాప్రతినిధులు సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్

**- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు**

**- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**(గోదావరిఖని) ఆగస్టు 24 తెలంగాణ కిరణం విలేకరి:** ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం పాలకుర్తి మండలం తక్కలపల్లి లోని జిల్లా పరిషత్ పాఠశాల లో 46.5 లక్షలతో ఎస్ ఎస్ ఏ ఎడ్యుకేషనల్ నిధుల నుండి నిర్మించిన పాఠశాల గదులను ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ఉపాధ్యాయులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై సభ్యులకు అవగాహన



**జమ్మికుంట, ఆగస్టు 24 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని, ఎస్ హెచ్ జి సంఘ సభ్యులకు, పరిసరాల పరిశుభ్రత పై, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ అవగహన కల్పించారు. ఈ సందర్భంగా, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి మహిళా ముందడుగు వేసి, పరిసరాలను పరిశుభ్రతగా ఉంచుతూ, వర్షాల వల్ల నీరు నిల్వ ఉన్న చోట ప్రతి శుక్ర, మంగళ వారాలలో డ్రై డే నిర్వహించి, మీ ఇంటితో చుట్టూ పక్కల ఇండ్లలో కూడా డ్రై డే చేయు విధంగా అవగాహన కల్పిచాలన్నారు. నీరు నిల్వ ఉన్న చోట దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జాగ్రత్తలు పాటించాలని అన్నారు. వార్డులలో వచ్చే చెత్త బండికి తడి, పొడి చెత్తను వేరు చేసి, వాహనాలకు అందించాలన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు బ్యాంకు ద్వారా అందించే రుణాలతో, ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని, కమీషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సమావేశంలో, మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, సిఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఆర్షియా, షాహీనలతో పటు పలు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి రహిత సమాజానికి కృషి

**- జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య**



**సిరిసిల్ల, ఆగస్టు 24, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా డ్రగ్స్ గంజాయి రహిత సమాజానికి అందరం కలిసి కృషి చేద్దామని అడిషనల్ ఎస్పీ చంద్రయ్య పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మిని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని శనివారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ నిర్మూలనకు కలెక్టర్ ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నమని వివరించారు. గంజాయి అక్రమ రవాణా చేసినా విక్రయించినా సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, వీటికి అలవాటు పడితే ఆర్థికంగా ఆరోగ్య పరంగా అనేక ఇబ్బందులు తప్పవని సూచించారు. డ్రగ్స్ వినియోగం దుష్ప్రభావాల గురించి యువతకు పరిజ్ఞానం కల్పించేందుకు సోషల్ మీడియాతోపాటు కళాశాలలు పాఠశాల లలో అవగాహన కార్యక్రమాలు సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూల కోసం లైన్ డిపార్ట్మెంట్స్ ఒకటిగా కలిసి పనిచేయాలని తెలిపారు.ప్రతి స్కూల్ కాలేజీలలో మత్తు పదార్థాల నిర్మూలన కు కమిటీలను కొనసాగిస్తూ విద్యార్థులు కు అన్ని రకాల మాదక ద్రావ్యల దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు వాలంటీర్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు చేయాలని కలెక్టర సూచించారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల మండల జిల్లా స్థాయిలో విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకతపై వ్యాసరచన డిబేట్ పోటీలు నిర్వహించాలని తెలిపారు.సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి, డీఈఓ రమేష్ కుమార్, అడిషనల్ డీఎంహెచ్ఓ రాజ గోపాల్, డీఏఓ అఫ్జల్ బేగం, సిరిసిల్ల ఎఫ్ఆర్ఓ కల్పన దేవి అధికారులు పాల్గొన్నారు.

## హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**సిరిసిల్ల, ఆగస్టు24, (తెలంగాణ కిరణం విలేఖరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని శనివారం రోజున హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో హిందువుల పై జరిగిన దాడులను వెస్ట్ బెంగాల్ లో ట్రైనీ డాక్టర్ పై జరిగిన అత్యాచారం ను ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేనేత విగ్రహం వద్ద నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన బద్వేలు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



**బద్వేలు** బద్వేలు మున్సిపల్ కమిషనర్ గా వి నరసింహారెడ్డి బాధ్యతలు స్వీకరించారు ఈయన చిత్తూరు నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజల సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు వైకాపా హయాంలో ఆయన ఐదు సంవత్సరాల పాటు పులివెందుల మున్సిపల్ కమిషనర్ గా పని చేశారు ఎన్నికల సమయంలో తుడా సూపర్నెంట్గా పనిచేశారు ఎన్నికల సమయంలో బద్వేలు మున్సిపల్ కమిషనర్ గా ఉన్న కృష్ణను ఇక్కడి నుంచి బదిలీ చేశారు

# ఆశల పల్లకిలో పల్లె పోరు..!!

**హైదరాబాద్** గత ఆరు నెలలుగా ఊరిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు ఆశావహులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి సర్పంచులు, వార్డు సభ్యుల సాధారణ ఎన్నికల కోసం గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం ఎస్ఈసీ, బుధవారం షెడ్యూలు విడుదల చేయడంతో గ్రామాల్లో సమీకరణాలు మొదలయ్యాయి.ఎన్నికల నిర్వహణ కోసం ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ జిల్లా పంచాయతీ అధికారులకు ఎస్ఈసీ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు వచ్చే నెల 6 నుంచి సవరణ ప్రక్రియ ప్రారంభించి 21న పంచాయతీల్లో వార్డుల వారీగా తుది జాబితా ప్రకటించాలని ఆదేశించింది. అయితే ఈ జాబితా ఏ విధంగా రూపకల్పన చేయాలనే దానిపై ఈ నెల 12న జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక శిక్షణ అందించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ జాబితా ఆధారంగానే. శాసనసభ ఓటర్ల జాబితా అనుసరించి 2024 ఫిబ్రవరి 20న ప్రచురితమైన జాబితా ఆధారంగానే గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా కొత్త జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల కమిషనర్ సూచించారు. ఓటర్ల ఫొటోలతో కూడిన తుది జాబితా ప్రచురణ అనంతరం వాటిలో మార్పులు, చేర్పులకు అవకాశం ఉంటుందని తెలిపారు. మొత్తం ప్రక్రియను ఎంపీడీవోలు, ఎంపీవోలు తమ పరిధిలోని గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా పర్యవేక్షించనున్నారు. కాగా 2024 జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది.

**ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్.**

వార్డుల వారీగా ఫొటోలతో కూడిన ఓటరు జాబితా సిద్ధం చేసి జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయతీలు, మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రదర్శన. వచ్చే నెల 9, 10 తేదీల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా, మండల స్థాయి సమావేశాలు నిర్వహించి, వారి సూచనలు, సలహాల స్వీకరణతో పాటు ప్రకటించిన ఓటరు జాబితాల అందజేత. వార్డులు, గ్రామాల వారీగా సిద్ధం చేసిన జాబితాలపై సెప్టెంబరు 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ. వచ్చిన అభ్యంతరాలను జిల్లా పంచాయతీ అధికారి 19వ తేదీన పరిష్కరించాలి.జిల్లాలోని అన్ని వార్డులు, గ్రామ పంచాయతీల్లో సిద్ధమైన ఓటర్ల తుది జాబితాలను వచ్చే నెల 21న ప్రకటించాలి.

# కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా పదవీ బాధ్యతలు చేపట్టిన బి. అభిలాష్



**కోహెడ** కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బి. అభిలాష్ పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా నూతన అధ్యక్షునికి అభినందనలు తెలిపిన బద్వేల్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ



**బద్వేలు** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన పోచిమారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కడప పార్టీ కార్యాలయంలో నందు ఎమ్మెల్సీ గోవింద రెడ్డి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ ఎమ్మెల్సీలు ,మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో బాధ్యతలను స్వీకరించారు తర్వాత ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి రెడ్డి ఎమ్మెల్యే సుధమ్మ నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సీ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంతో పాటు ప్రతి నియోజకవర్గంలో వైసిపి పూర్వ వైభవానికి అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూనే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తే వరకు పోరాటం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గంలోని జెడ్పిటిసిలు ఎంపీపీలు కౌన్సిలర్లు సర్పంచులు పలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామాలలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**-సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టవద్దు**

**-యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి -మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొల్లపల్లి రాజు**



**మంథని** గ్రామాలలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొల్లపల్లి రాజు తెలిపారు.
శనివారం మంథని మండలంలోని ఏగ్లాస్ పూర్ గ్రామంలో మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి రాజు, మంథని ఎస్సై దేగల రమేష్, రామగిరి ఎస్సై చంద్ర కుమార్ ల ఆధ్వర్యంలో మంథని సర్కిల్ లోని పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు .గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించి గ్రామంలోని స్థితిగతులను అడిగి తెలుసుకోన్నారు. అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు విధించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ గ్రామంలోని యువత గంజాయి మరియు మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.వాటి వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. గంజాయి, మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని సూచించారు. గ్రామంలోని యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి గొడవలలో తలదూర్చకూడదని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. వివిధ గవర్నమెంట్ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చినందున చదువుకున్న యువత పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం మంథని ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారి పైన కూడా కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని సూచించారు.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలని తెలిపారు. ప్రజలకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవవధువు ఆత్మహత్య



**మేడ్చల్** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రిక్షా పుల్లర్ కాలనీలో మనీషా(27) అనే నవ వధువు ఆత్మహత్య చేసుకుంది. అల్వాల్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పని చేస్తున్న శేఖర్,మనీషాని ప్రేమించి, పెద్దల అనుమతితో జులై 10వ తేదీన ఆర్యసమాజ్ లో వివాహం చేసుకున్నాడు. పెళ్లికి ముందే మరో యువతితో భర్త శేఖర్ కు సంబంధంవుందని మృతురాలి బంధవుల ఆరోపణ. , అత్తగారింటి వరకట్న వేధింపులు తాళలేక ఈ నెల 11వ తేదీన మనీషా యాసిడ్ తాగింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది....

# జ్యువెలరీ వరల్డ్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**హైదరాబాద్** అత్యంత గ్లామరస్ ఈవెంట్ లలో ఒకటైన జ్యువెలరీ వరల్డ్ ఎగ్జిబిషన్ బంజారాహిల్స్లోని తాజ్ కృష్ణా హోట ల్లో ప్రారంభమైంది. ఈ మూడు రోజుల పాటు ఈ ఆభరణాల ప్రదర్శన ఉంటుంది. ప్రపంచ ప్రఖ్యాత డిజైనర్లు తమ బ్రాండ్లను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. అరుదైన, కనువిందు చేసే డిజైనర్ ఆభరణాలు ప్రదర్శనలో విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మహిళల మనస్సును దోచే రీతిలో ఇక్కడ ప్రధాన ఆభరణాల తయారీ దారులు జైపూర్కు చెందిన జీకే చుడీవాలాస్, బహేతి జెమ్స్ అండ్స్ జ్యువెలర్స్, ముంబాయికి చెందిన దివా జ్యువెలర్స్, చెన్నైకి చెందిన జ్యువె లర్స్ క్రియేషన్స్, సూరత్కు చెందిన ఇవానా జ్యువెలర్స్ ఇక్కడ తమ ఆభరణాల డిజైనర్లను అందుబాటులో ఉంచారు.

# కిడ్నాప్ కథ సుఖాంతం

**కుత్బుల్లాపూర్** బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వీసా కన్సల్టెన్సీ సంస్థ యజమానిని బాచుపల్లి పోలీసులు కిడ్నాప్ నుండి రక్షించారు. వీసా మంజూరు కోసం చెల్లించిన 4 లక్షలు తిరిగి ఇవ్వాలని, అభ్యర్థులు అడిగారు. ఇవ్వనందుకు బాధితుడు ఎస్ఎస్ కన్సల్టెన్సీ యజమాని శివ శంకర్ రెడ్డి( 55) ని ఎనిమిది మంది కలసి కారు లో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో కిడ్నాప్ చేసారు. కిడ్నాప్ క్రమములో భార్య, కూతురు, అడ్డురాగా వారిని కొట్టి , వస్తువులు ధ్వంసం చేసారు. విషయం తెలియగానే పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రాచకొండ కంట్రోల్ , నల్గొండ కంట్రోల్ , సైబర్ కంట్రోల్ లను అలర్ట్ చేసి కారు ను గుర్తించి వెంబడించి బాధితుడిని రక్షించారు .ఆరుగురు 6 మంది కిడ్నాపర్లను అదుపులోకి తీసుకొని కిడ్నాప్ కు ఉపయోగించిన ఎర్టిగా కారు స్వాధీనం చేసుకున్నారు.

# సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఉద్రిక్తత

**కుత్బుల్లాపూర్** దూల పల్లి సెయింట్ మార్టిన్ ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఉద్రిక్తత నెలకొంది. పలు కోర్సుల లో చేరేందుకు ముందే ఫీజులు వసూలు చేసి, ఇప్పుడు సీట్లు లెవంటున్నారని విద్యార్థులు,వారి తల్లితండ్రులు కళాశాల ముందు ఆందోళనకు దిగారు. పోలీసులు, బౌన్సర్లలు అందోళనకారులను అడ్డుకున్నారు.

# రైతు ఋణ మాఫీపై అనవసర రాద్ధాంతం వద్దు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నదని,రైతు ఋణ మాఫీపై అనవసర రాద్ధాంతం వద్దని కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోటికార్ కిషన్ జీ అన్నారు. కొన్ని సాంకేతిక కారణాలతో కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని వారికి కూడా రుణమాఫీ చేయడం తథ్యం అన్నారు. టిఆర్ఎస్ కార్యకర్తలు మాత్రమే వీధుల్లో రాస్తారోకో చేస్తున్నారని, ఏ ఒక్క రైతు కూడ రాస్తారోకోలో లేరన్నారు. రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పదేండ్ల కాలంలో రుణమాఫీ ఎంత చేసిందో ఎనిమిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం అంతకు రెట్టింపు చేసిందన్నారు. ఇది రైతులకు మేలు చేసే ప్రభుత్వం అని, రైతుబంధు పేరుతో గుట్టలకు వందల వేల ఎకరాల భూస్వాములకు దోచిపెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం కాదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు. ప్రజలకు స్వేచ్ఛనిచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని,రైతులంతా సంతృప్తిగా ఉంటే వారిని రెచ్చగొట్టే బిఆర్ఎస్ నాయకులకు ఎవరు నమ్మే స్థితిలో లేరన్నారు. మంథని మండలంలో 90 శాతం రైతులకు రుణమాఫీ జరిగిందని తక్కిన వారికి కూడా త్వరలో రుణమాఫీ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ఇతర మంత్రుల అంతా అనునిత్యం రైతుల కొరకు శ్రమిస్తున్నారన్నారని గోటికార్ కిషన్ జీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కన్నాల వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులకు ప్రతి నెల వేతనం అందజేస్తాం



కన్నాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులకు మా కుటుంబ సభ్యుల సహకారముతో ప్రతి నెల వేతనం అందజేస్తామని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి అన్నారు.శనివారం మంథని మండలం కన్నాల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి తన పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో మొక్కలను నాటారు.. ఆలయంలో పనిచేస్తున్న అర్చకులకు ఖర్చుల నిమిత్తం 9వేల రూపాయలను చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లుడుతూ మా కుటుంబ సభ్యులు మస్కుల నారాయణ రెడ్డి కుమారుడు శ్రావణ్ రెడ్డి సహకారముతో ప్రతి నెల 9వేల రూపాయలు ఆలయ అర్చకులకు వచ్చే విధంగా సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు గుండా విజయలక్ష్మి పాపారావు, కుర్ర లింగయ్య,కొట్టె పద్మ రమేష్, వి.కె రవి, వేముల లక్ష్మి సమ్మయ్య , భక్తులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం..

**- జాతీయ పోటీలకు వేదికగా కరీంనగర్**

**- ఛాంపియన్లుగా తిరిగి రావాలి..**

**- కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్** అట్టహాసంగా జిల్లాస్థాయి యోగా పోటీలు మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి యోగాసనా పోటీల ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం,యోగా చేయడం తప్పనిసరి అన్నారు. 30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయలేదో, ఏమి చేయాలో యోగా చెబుతుందన్నారు. పాఠశాలలు, ఇళ్లలో పిల్లలు కేవలం ధ్యానానికే పరిమితం కాకుడదని, యోగాతో అనంత ప్రతిభ సొంతం చేసుకోవాలన్నారు. కారాగారంలో ఉండే ఖైదీలలో సైతం యోగాతో మానసిక పరివర్తన కలుగుతుందని చెప్పారు. కేవలం క్రీడలనే సహ పాఠ్యాంశాలని ప్రధానంగా ఏర్పడిన కరీంనగర్ ప్రాంతీయ పాఠశాలలో 2006 నుండి ఇప్పటివరకు ఒక్క విద్యార్థి ఫెయిల్ కాలేదన్నారు. యోగ ఒక కరికులంగా భావించాలన్నారు.చిన్నారులు ప్రదర్శించిన యోగ ఆసనాలు చూస్తే ఆనందం, గర్వంగా ఉందన్నారు. వీరిలో ఎముకలు, కండరాలు ఉన్నాయా, రబ్బర్ బాండ్ లా సాగుతూ చేసిన యోగాసనాలు చిన్నారుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో సైతం మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. భవిష్యత్తులో జాతీయస్థాయి యోగా పోటీల వేదికగా కరీంనగర్ నిలవాలన్నారు.జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రం నుండి కరీంనగర్ జిల్లా ఛాంపియన్ గా నిలిచిన గొప్ప చరిత్ర ఉందన్నారు. ఆస్ఫూర్తిని 20 ఏళ్లుగా క్రీడాకారులు కొనసాగించేలా విశేషంగా కృషి చేస్తున్న ఘనత అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిద్ధారెడ్డిది అన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి ఎక్కువ మంది క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైతే జాతీయ స్థాయి పోటీలను కరీంనగర్లో నిర్వహించుకుందామని తెలిపారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్దన్ రెడ్డి, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి టి. రమేష్ రెడ్డి, డి ఈ ఓ కార్యాలయం సూపర్డెంట్ ఎం నరసింహస్వామి జిల్లా క్రీడా సమాఖ్య కార్యదర్శి వేణుగోపాల్, యోగా కోచ్ లు సంపత్ కుమార్ కిష్టయ్య రామకృష్ణ మల్లేశ్వరి అశోక్ కోటేశ్వరరావు ప్రవీణ స్వరూప చారి వ్యాయామ ఉపాధ్యాయులు ఆర్ నర్సయ్య పి శ్రీనివాస్ సత్యానంద్ సూర్య ప్రకాష్ స్నేహలత హరి ప్రసాద్ సహ క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. ఇంతకుముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ పోటీలను ఇలా కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.

# లక్షలు విలువ చేసే మందులు ఎలుకల పాలు

## – అదిలాబాద్ రిమ్స్ సిబ్బంది నిర్వాకం

**అదిలాబాద్** ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. సీడీఎస్ కి బదులుగా ఆడిటోరియంలో మందులను సిబ్బంది నిల్వ ఉంచారు. ఆడిటోరియంలో నిల్వ ఉంచిన మందుల్లో ఎలుకలు స్వైర విహారం చేస్తున్నాయి. ఎలుకలు మందులను నాశనం చేసాయి. లక్షల రూపాయల మందులను తినేసాయి. ఎలుకలు తిన్న మందులను బయట పడేసారు. .

# నెల్లూరు జైలు నుంచి పిన్నెల్లి విడుదల

**నెల్లూరు** ఎట్టకేలకు నెల్లూరు జిల్లా జైలు నుంచి మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి విడుదలయ్యారు. ఈవీఎం ధ్వంసం కేసులో అరెస్టు అయిన ఆయనను రిమాండ్ నిమిత్తం జైలుకు పంపారు. నిన్ననే ఆయనకు బెయిల్ వచ్చింది. సంబంధిత ఆర్డర్ కాపీలు లేటుగా అందడంతో ఇవాళ జైలు నుంచి రిలీజ్ అయ్యారు. మాజీ మంత్రులు కాకాణి, అనిల్ పిన్నెల్లికి స్వాగతం పలికారు.

# స్వర్ణాంధ్ర కాలేజీని సందర్శించిన కేంద్ర మంత్రి

**నర్సాపురం** నర్సాపురం మండలం సీతారాంపురం గ్రామంలోని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల కు కేంద్ర సహాయక మంత్రి ,నర్సాపురం ఎంపీ శ్రీనివాస్ వర్మ స్వర్ణాంధ్ర కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా నరసపురం నియోజకవర్గానికి మొట్టమొదటిసారి స్వర్ణాంధ్రకు రావడంతో స్వర్ణాంధ్ర కాలేజీ బోర్డ్ మెంబర్స్ ,సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయక మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన కళాశాలగా గుర్తింపుందన్నారు అనేక ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు ఎంతో మంది ఉన్నారన్నారు ఈ ఇంజనీరింగ్ కళాశాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం కావాలన్నానా వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు.

# సెప్టెంబర్ ఒకటి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**నర్సాపురం** సెప్టెంబరు ఒకటి నుంచి రాష్ట్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతు న్నట్లు కేంద్ర పరిశ్రమల శాఖ (సహాయ) మంత్రి శ్రీనివాస్ వర్మ చెప్పారు.
పశ్చిమగోదావరి జిల్లా నరసాపు రంలో స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలే జీలో నిర్వహించిన బిజెపి జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఆననీ తరం మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలోనే బిజెపి అత్యధిక సభ్యత్వాలు కలిగిన రాజకీయ పార్టీ అన్నారు . ఈసారి గతం కంటే ఎక్కు వ సభ్యత్వ నమోదు చేపట్టాలని పార్టీ నిర్ణయించిం దన్నారు గోదావరి జిల్లాలో సభ్యత నమోదులో ఎప్పు డు పశ్చిమగోదావరి ముందంజలో ఉంటుందన్నారు ఈసారి గ్రామ వార్డు స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ సభ్యత నమోదు చేపడతా మన్నారు

# ఎస్ఎఫ్ఐ ర్యాలీ

**నరసాపురం** నరసాపురంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలకత్తాలో జూనియర్ డాక్టర్ హత్య అత్యాచారానికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు అన్ని కాలేజీల నుండి విద్యార్థిని విద్యార్థులు ఈ నిరసన కార్యక్రమంలో ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ మాట్లాడుతూ రోజురోజుకీ అత్యాచారాలు ఎక్కువవుతున్నాయని కలకత్తాలో జూనియర్ డాక్టర్ మోహితపై అత్యాచారం హత్య ని అక్కడ ఉన్న ప్రభుత్వం రాజకీయం చేస్తుందని కచ్చితంగా దోషులకు శిక్షపడే విధంగా తీర్పు ఉండాలని ఈ రోజున దేశంలో 151 మంది ఎమ్మెల్యేలు ఎంపీలపై అత్యాచారం కేసులు ఉన్నాయని ఎక్కువ మంది బిజెపి ఎంపీలే ఉన్నారని 25 మంది పశ్చిమబెంగాల్ ఎంపీ ఎమ్మెల్యేలు ఉన్నారని 16 మంది ఆంధ్రప్రదేశ్ ఎంపీలు ఎమ్మెల్యేలు ఉన్నారని వీరందరినీ కేంద్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని అధికారములో ఉన్న వాళ్ళని తీసిపారవేయకుండా వాళ్లని నెత్తిన పెట్టుకొని అత్యాచారాలు చేస్తున్న వారికి అధికారాలు కట్టబెట్టిందని కచ్చితంగా సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల మా నాన్నకు ప్రాణాలుకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఈ రోజున రాజ్యమేలుతున్నాయని. ఈ పోరాటాలు ఎక్కడితో ఆగవని నిరసన తెలియజేసి మౌనంగా ఊరుకోమని కచ్చితంగా అత్యాచారాలు అరికట్టే వరకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి డాక్టర్ సునీత



**సి.బెళగల్** సి బెలగల్ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సునీత సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ సునీత మాట్లాడుతూ విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే డయేరియా, టైఫాయిడ్ ,మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధుల గురించి పిల్లలకు తెలియజేశారు. పిల్లలకు ఆరోగ్య విద్య అనే పాఠ్యాంశం బోధించి, అనారోగ్యాలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్త ల గురించి తెలిపారు. అనంతరం జ్వరాలు వచ్చిన పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. విద్యార్థులు భోజనం చేసేటప్పుడు చేతులను శుభ్రంగా కడుకోవాలనీ,అలాగే రాత్రి సమయంలో దోమలు రాకుండా వేపాకు పొగ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని సునీత, ప్రిన్సిపాల్ బలరాముడు, హెల్త్ సూపర్వైజర్ కె.మద్దిలేటి, ఎంఎల్హెచ్పి ప్రభావతి,మంజుల, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులవుతున్న నాయకులు



**తాడేపల్లిగూడెం :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయంలో ప్రజా సేవలో చూపిస్తున్న పరిణితి, కూటమి ప్రభుత్వ ప్రజా రంజక పాలనను చూసి నాయకులు జనసేనలో చేరుతున్నారని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం మండలం జగన్నాధపురం సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రికను శనివారం తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సేవ చేయాలని తపించిన వారు ఎవరినైనా పార్టీలోకి ఆహ్వానిస్తామని అలా అని పార్టీ కోసం ముందు నుంచి పాటుపడిన వారిని విస్మరించబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, గ్రామ జనసేన నాయకులు గడ్డం సాల్మన్ రాజు, పుల్ల అన్నవరం, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి** గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన సాయంత్రం 3 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఘనపురం మండలం కోటగుళ్ళు గణపేశ్వరాలయానికి వస్తున్నారని తెలిపారు. పర్యటనకు చేయాల్సిన ఏర్పాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

అధికారులు వారి కేటాయించిన ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించి దేవాలయ పరిసరాలు పరిశుభ్రం చేయాలని డిపిఓ కు సూచించారు. అన్ని శాఖల అధికారులు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రహదారులలో గుంతలు లేకుండా మరమ్మత్తులు నిర్వహించి పరిశుభ్రం చేయాలన్నారు. విధులు కేటాయించిన సిబ్బందికి పాసుల జారీ చేస్తామని పాసులు లేకపోతే అనుమతించరని, ప్రతి ఒక్కరు వి.ఐ.పి ప్రోటోకాల్ పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

### ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ...

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఉంటుందని విధులు నిర్వహించే సిబ్బంది తప్పని సరిగా పాసులు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నారాయణరావు, జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సిపిఓ శామ్యూల్, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్, డిఎస్పీ సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్య ముఠా అరెస్టు

**మేడ్చల్** హైదరాబాద్ నగరు చివారు ప్రాంతం ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధి నారాపల్లి లోని దివ్యనగర్ లో నార్కోటిక్ నార్కోటిక్ డ్రగ్ అల్ప్రాజోలం తయారీ కేంద్రంపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు జరిపారు. ఐదుగురు సభ్యుల ముఠాను అరెస్ట్ చేసారు. 30 లక్షల విలువ చేసే మూడు కిలోల దూరంతో పాటు ముడి సరుకు తయారీ సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు. తరువాత దివ్యా నగర్ లో నార్కోటిక్ తయారీ కేంద్రం వద్ద ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు.

సూర్యాపేటకు చెందిన మేన శ్రీనివాస్ బీఎస్సీ విద్యను అభ్యసించి ఓ ఫార్మా కంపెనీలో కెమిస్ట్రీగా పని చేశారు.శ్రీనివాస్ త్వరగా కోటీశ్వరులు కావాలనే అతి ఆలోచనతో, తన మిత్రులు కాకర చంద్రశేఖర్, పోలిశెట్టి రాంబాబు, తాడి లక్ష్మణ్ లను సంప్రదించాడు. ఆల్ప్రాజోలం తయారీకి తయారీకి రాంబాబు ఆర్థిక సహాయాన్నిఅందించగా, శ్రీనివాస్ కూకట్పల్లిలోని నర్మదా కెమికల్స్ యజమాని రాజేశ్వరరావును సంప్రదించి ఆల్ప్రజోలం తయారీ కేంద్రానికి ఫార్ములా, ముడిసరుకులు, పరికరాలను సేకరించారు. శ్రీనివాస్ స్నేహితుడు సునీల్ నిజామాబాదులో ఉంటున్నాడు. అతనిని శ్రీనివాస్ కలువగా శ్రీనివాస్ తయారు చేసి అల్ప్రజోలంను కొనుగోలు చేసి సరఫరా చేస్తానని అంగీకరించాడుఇలా అందరూ కలిసి ముఠాగా ఏర్పడి ఘట్కేసర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విశాల ప్రాంతం అయిన నారపల్లిలోని దివ్య నగర్ ప్రాంతం అనువుగా ఎంచుకొని నార్కోటిక్ డ్రగ్ ఆల్ ప్రోగ్రాంలో తయారు చేస్తున్నారు.

సుమారు సుమారు మూడు కేజీల ఆల్ ప్రోగ్రామ్ డ్రగ్ తయారు చేసి అమ్మకానికి రెడీగా ఉన్న సమయంలో, సమాచారం అందుకున్న ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ అధికారులు తయారీ కేంద్రంపై దాడికి దిగారు. అనుమానితులైనటువంటి ఏ వ్యక్తులకైన ఇంటిని అద్దెకిచ్చే ముందు అన్ని విధాల వారిని పరిశీలించాలని ఇంటి యజమానులకు కమలహాసన్ రెడ్డి సూచించారు.జాగ్రత్తలు పాటించకుండా ఇంటిని అద్దెకిచ్చిన యజమానులపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని కమలహాసన్ రెడ్డి హెచ్చరించారు. ఈ నార్కోటిక్ తయారి కేంద్రం గుర్తించి నిందితులను పట్టుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులను డైరెక్టర్ కమలహాసన్ రెడ్డి అభినందించారు..

# జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి తాకిన హైడ్రా సెగ

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మండలం వెంకటాపూర్ రెవెన్యూ పరిధిలోని నాడెం చెరువు బఫర్ జోన్ ను ఆక్రమించి అక్రమ నిర్మాణ నిర్మాణాలు చేపట్టారని రాజేశ్వర్ రెడ్డి ఛైర్మన్ గా ఉన్న అనురాగ్ ఇన్సిట్యూషన్స్ పై పోచారం ఐటి కారిడార్ పిఎస్ పరిధిలో కేసు నమోదు అయ్యింది . సుమారు అరవై ఎకరాల నాడెం చెరువుకు సంబంధించి పధ్నాలుగు ఎకరాల బఫర్ జోన్ ఉంది . అయితే బఫర్ జోన్ లో సుమారు ఎకరన్నర భూమిని ఆక్రమించి అనురాగ్ ఇన్స్టిట్యూషన్ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనీ , చర్యలు తీసుకోవాలంటూ నిన్న ఇరిగేషన్ శాఖ ఏఈ పరమేష్ పోచారం ఐటి కారిడార్ పీఎస్ లో ఫిర్యాదు చేశారు. వెనువెంటనే సదరు ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ కూడా నమోదు కావడంతో ఏ క్షణంలో అయినా కాలేజీ బిల్డింగ్స్ ను కూల్చివేసే అవకాశం ఉందని సమాచారం.

# కూల్చివేతలపై పారదర్శకంగా వ్యవహరించండి

**హైదరాబాద్** మంచినీటి సరస్సులు, చెరువులను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కూల్చివేతలను పారదర్శకంగా కొనసాగించాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ను కూల్చిన తరహాలోనే ఎంతటి వారినైనా వదలకుండా జరపాలని అన్నారు. తన పర బేధం లేకుండా చెరువులను రక్షించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు.

మీ ప్రభుత్వంలో కొనసాగుతున్న ముగ్గురు మంత్రులు కూడా ఎన్కన్వెన్షన్ తరహాలోనే చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని వారివి కూడా కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి నెల రోజులు టైం ఇస్తున్నామని కూల్చివేతలు జరపకపోతే తానే స్వయంగా హైకోర్టును ఆశ్రయించి కూల్చివేతలు జరిగేలా చూస్తారని కేఏ పాల్ అన్నారు.

# నేలకూలిన భారీ వృక్షం..

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రధాన రహదారి లోతుకుంట రాష్ట్రపతి నిలయం మార్గంలో భారీ వృక్షం ఈదురుగాలికి అకస్మాత్తుగా రోడ్డు మధ్యలో పడిపోయింది. దాంతో రెండు హై టెన్షన్ ఎలక్ట్రిక్ పోల్స్ పడిపోయి కరెంటు తీగలు రోడ్డుపై వేలాడుతున్ఆయి. స్థానికులనుంచి సమాచారం అందుకున్న ఎలక్ట్రిసిటీ, మరియు డిజాస్టర్ ఇన్ఫోసిమెంట్ టీం రంగంలోకి దిగి ఏలాంటి హాని కలక్కుండా సహాయక చర్యలు చేపట్టారు. ఘటనతో ట్రాఫిక్ జామ్ కావడంతోవాహనదారులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కోన్నారు.
కరెంటు నిలిపివేసిన విద్యుత్ సిబ్బంది కొన్ని గంటలపాటు విద్యుత్ అంతరాయం కొనసాగుతుంది చుట్టూ ఉన్న కాలనీ వాసులకు విద్యుత్ సిబ్బంది సమాచారంఅందించారు.

# వరస చోరీలు.. దొంగను హతమార్చిన పళ్ వ్యాపారి

**కూకట్ పల్లి** తన పళ్ళ బండి వద్ద తరచూ చోరీకి పాల్పడుతున్న ఓ దొంగను పళ్ళ వ్యాపారి హత్యకు పాల్పడిన సంఘటన కె.పి.హెచ్.బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మొహమ్మద్ ఉస్మాన్ అనే వ్యక్తి అడ్డగుట్టలో అరటిపళ్ళను తోపుడు బండి పై అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు. ఉస్మాన్ కి, దత్తు(26) అనే చిల్లర దొంగతో పరిచయం ఉంది. ఉస్మాన్ పళ్ళ బండి వద్దకు వచ్చే దత్తు, బండి పై గల్లా పెట్టె నుండి డబ్బులు ఎత్తుకొని వెళ్ళేవాడు. గత కొద్ది రోజుల క్రితం, పళ్ళ బండికి వద్దకు వెళ్లిన దత్తు, ఉస్మాన్ సెల్ ఫోన్ చోరీ చేశాడు. రాత్రి తిరిగి ఉస్మాన్ అరటి పండ్ల బండి వద్దకు రాగానే, ఉస్మాన్ దత్తుతో వాగ్వివాదానికి దిగి, అక్కడే ఉన్న కర్రతో దత్తు పై దాడి చేశాడు. దత్తు తలకు తీవ్రగాయాలు అవ్వటంతో మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, హత్య కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఆసుపత్రికి భూమిపూజ చేసిన పోచారం

**కామారెడ్డి** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల కేంద్రంలో 37.5 కోట్ల తో నూతనంగా నిర్మించే 100 పడకల ఏరియా ఆస్పత్రినీ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు,ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేశారు.అందరికీ ఉపయోగ పడే ముఖ్యమైన అవసరాలు విద్య,వైద్యం తొ పాటు నీటి పారుదల అన్నారు పోచారం శ్రీనివాస్ రెడ్డి.100 సంవత్సరాలు ఉండే విధంగా ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్,అధికారులను సూచించారు.నేను పార్టీ మారింది ప్రజల కోసం నా నియోజకవర్గం కోసం అభివృద్ధి కోసం నేను ఏ పని అయినాన గుడ్డిగా చెయ్యను అని అన్నారు పోచారం.

# ఫార్మాసిటీ, సెజ్‌లో కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి







**పరవాడ** పరవాడ మండలంలో ఉన్నటువంటి ఫార్మాసిటీ,సెజ్ లో కార్మికులకు ప్రాణాలకు రక్షణ కల్పించాలి డిమాండ్ చేస్తూ శనివారం లంకెలపాలెం నుండి పరవాడ వెళ్లే రోడ్ పై బ్రిడ్జి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఎసెన్షియా, సినర్జిన్ కంపెనీలో జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి యాజమాన్యాన్ని పై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కార్మికుల ప్రాణాలు రక్షణ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ జరిగిన ఈ రాస్తారోకోలో ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 18 మంది ప్రాణాలను బలిగొన్న ఎస్ఎస్సి యాజమాన్యాన్ని అరెస్టు చేయకపోవడం ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అన్నారు. యాజమాన్యాలకు రాయితీ ఇస్తూ కార్మిక చట్టాలు అమలు చేయకపోవడం వల్లే తరుచు ప్రమాదాలు జరుగుతు న్నాయని విమర్శించారు. వరుస ప్రమాదాలపై తనిఖీలు లేకపోవడం వల్ల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. కార్మికుల విధులకు రావాలంటే క్షణక్షణం భయాందోళన పడుతూ విధులు నిర్వహించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్ఈజెడ్, పరవాడ ఫార్మసిటీలో వేలాదిమంది కార్మికులు పనిచేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లేకపోవడం కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణం అవుతుంది అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత ప్రాథమిక చికిత్స అయిన లేకపోవడం వల్ల విశాఖపట్నం వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ లోగానే కార్మికులు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంతంలో బర్నర్ వార్డుతో కూడిన 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మిగిలిన వారికి మెరుగైన వైద్య సదుపాయం ప్రభుత్వ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీ అధికారులు, లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు పరిశ్రమలు తనిఖీ చేసి భద్రతల ప్రమాణాలు మెరుగుకు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కర్ణం వెంకట్రావు, ఫార్మసిటీ యూనియన్ నాయకులు లక్ష్మణరావు, సంతోష్, రమేష్, నాగరాజు, దేవ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా !

## – ఎమ్మెల్యే బొలిశెట్టి హామీ !

**తాడేపల్లిగూడెం :** పంచాయతీ కార్మికుల జీతాల బకాయిల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. జీతాలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎఐటియుసి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో శనివారం తన ఇంటికి పెద్దసంఖ్యలో తరలి వచ్చిన పంచాయతీ కార్మికులనుద్దేశించి బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడారు.గడచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిందని , నిధులు లేక పంచాయతీ లన్నీ స్తంభించి పోయాయని , అభివృద్ధి కార్యక్రమాల సంగతి ఎలా వున్నా, సిబ్బందికి , కార్మికులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని బొలిశెట్టి అన్నారు.పంచాయతీ రాజ్ వ్యవస్థను చక్కదిద్దడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని , త్వరలో గ్రామ పంచాయతీలు గాడిన పడతాయని అన్నారు.బొలిశెట్టి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గ్రామాల్లో పారిశుద్ధ్య పనుల ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. పంచాయతీ కార్మికులు లేని పక్షంలో గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు మరింత అధ్వాన్నంగా తయారవుతాయని ఆయన అన్నారు. వారి సంక్షేమం పై దృష్టి సారిస్తామని , ముందు బకాయి పడిన జీతాలను చెల్లించేటట్లు అధికారులతో మాట్లాడతానని , మిగిలిన సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు.
తొలుత ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు లేవని , ఇచ్చే కొద్దిపాటి జీతాలను కూడా నెలల తరబడి బకాయి పెడుతున్నారని అన్నారు.కార్మికులకు వారాంతపు సెలవులు ఇవ్వడం లేదని, పి.ఎఫ్. , ఈ ఎస్.ఐ. అమలు జరగడం లేదని, కనీసం ఐడి కార్డులు కూడా ఇవ్వలేదని డి. సోమసుందర్ వివరించారు. సర్వీసు, విద్యార్హతలు , నైపుణ్యాలు ఉన్నా కార్మికుల వేతనాలు మాత్రం చాలా కనిష్టంగా ఉన్నాయని , ఇంకా నాలుగు వేలు , ఐదువేల వేతనాలు కూడా పొందుతున్న కార్మికులు కొనసాగడం అన్యాయమని అన్నారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, కార్యదర్శి మందలపర్తి హరీష్, సంయుక్త కార్యదర్శి కళింగ లక్ష్మణరావు, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు తాడేపల్లి సుబ్బరాజు, కార్యదర్శి తలకాయల సతీష్ కుమార్ తదితరులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఒక వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కు అందచేసారు.

# టిడిపి నాయకులు ఒత్తిడి వలనే విలేజ్ బుక్ కీపర్ మరణించారు

**దేవనకొండ** మండలంలోని గుండ్లకొండ గ్రామానికి చెందిన విబికే విలేజ్ బుక్ కీపర్ రంగస్వామి గౌడ్ మరణించడం బాధాకరమని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగస్వామి మృతి దేహానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. వైయస్సార్ ప్రభుత్వంలోనే విబికేలకు 8000 రూపాయలు జీతం ఇచ్చి వారి గౌరవాన్ని పెంచడం జరిగిందన్నారు. అలాగే మా ప్రభుత్వంలో ఎక్కడ కూడా వి బి కే లను తీసివేయడం జరగలేదని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలు లోనే రాష్ట్రంలో ఎప్పుడు చూడని అరాచకాలు జరుగుతున్నాయన్నారు. ఈ కూటమి ప్రభుత్వానికి రాబోయే దినాల్లో ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. ఒక చిన్నపాటి ఉద్యోగుని కూడా తీసివేయడానికి చూడటం చాలా సిగ్గుచేటు అన్నారు. తన ఉద్యోగం ఎక్కడ తొలగిస్తారో అని ఆలోచించి బ్రెయిన్ స్ట్రోక్ కు గురై మరణించడం చాలా బాధాకరమన్నారు. ఆ కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా చేశారని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెంకటేష్, జడ్పిటిసి కిట్టు, మండల కన్వీనర్ తపాల శీను, గ్రామ సర్పంచ్ గాఫూర్, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

### మరోసారి దాతృత్వం చాటుకున్న

# ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. రెండు రోజుల క్రితం తేతలి సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ప్రభుత్వ నిధులు ఆరు లక్షలకు ప్రతిపాదనలు పంపిన ఆయన ప్రజా సహకారం అందించాలని కోరారు. తాను ఇదే పాఠశాలలో విద్యను విభజించానని పూర్వ విద్యార్థిగా తన వంతుగా 50వేల విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా ఎన్ వి సత్యనారాయణ నియమించి పనులు వేగవంతం చేయాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో ఇచ్చిన మాట ప్రకారం 50,000 ను సమన్వయకర్త ఎన్ వి సత్యనారాయణ కు అందజేశారు. పూర్వ విద్యార్థులంద రితోపాటు ప్రజలు సహకారం అందిస్తే పనులు మరింత శాశ్వతంగా జరిగే అవకాశం ఉందని దాతలు స్పందించి సహకారం అందించాలని కోరారు. మన ఊరు మన స్కూలు పేరుతో జరిగే ఈ కార్యక్రమం నియోజకవర్గానికి కాకుండా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

### దూర విద్య విధానం పాఠశాలల

# నిర్వహణపై సమావేశం

**రుద్రవరం** స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో దూర విద్యా విధానం అలాగే పాఠశాలల నిర్వహణపై ప్రధానోపాధ్యాయులకు పాఠశాల కమిటీ సభ్యులకు వెల్ఫేర్ అసిస్టెంట్లకు ఎంఈఓ లు శివకోటయ్య, లక్ష్మి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక విద్యా విధానంపై పాటించాల్సిన అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సూచించామన్నారు. పదవ తరగతి ఇంటర్ దూరవిద్య చదవాలనుకున్న విద్యార్థులు డిస్టెన్స్ పరీక్షలు రాసేందుకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు పాఠశాల కమిటీ మెంబర్లు పాఠశాల నిర్వహణను సక్రమంగా నిర్వర్తించాలని సూచించామన్నారు. పాఠశాలలో టాయిలెట్ల నిర్వహణపై ప్రతి వారంలో బుధవారం శుక్రవారం పాఠశాల కమిటీ మెంబర్లు, సోమవారం గురువారం వెల్ఫేర్ అసిస్టెంట్లు ఫోటోలు తీసి పాఠశాలకు చెందిన యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో మౌలిక వసతులు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించామని తెలిపారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వెల్ఫేర్ అసిస్టెంట్లు పాఠశాల కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# వాహనాల లైసెన్స్ తప్పనిసరి..

**– అర్బన్ సీఐ జయన్న**



**పత్తికొండ** డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అర్బన్ సీఐ జయన్న హెచ్చరించారు. పత్తికొండ పట్టణంలో గుత్తి రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం దగ్గర అంతటా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాల నడిపే వారిపై ముమ్మర తనిఖీలు చేపడుతామన్నారు. మద్యం తాగి ఇష్టం సారంగా వాహనలు తోలుతూ ప్రమాదాల్లో ఎందరో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కొందరు యజమానులు తమ వాహనాలను ఇతరులకు ఇచ్చే సమయంలో డ్రైవింగ్ లైసెన్స్ ఉందా లేదా అని ఆలోచించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. వాహన తనిఖీల సమయంలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

# వైరల్ అవుతున్న పోలీసు డ్యాన్స్

**ముంబాయి** ఆగష్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసులు యూనిఫామ్ లో డ్యాన్స్ చేస్తూ ఆనందంగా కనిపించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వేదికగా వైరల్గా మారింది. అయితే అప్పుడు వాళ్లకు తెలీదు. ఆనందంగా డ్యాన్స్ చేస్తున్నామని మాత్రమే అనుకున్నారు. వాళ్లు చేసిన తప్పు ఏంటేంటే యూనిఫామ్లో ఉండి డ్యాన్స్ చేయడం. ఈ క్రమంలోనే వారికి ఊహించని షాక్ తగిలింది. ఈ విషయం పై అధికారుల దృష్టికి చేరగా.. మూడు నెలల పాటు వీరిని సస్పెన్షన్ చేశారు. వివరాల్లోకి వెళ్తే? నాగ్పూర్లోని తహసీల్ పోలీస్ స్టేషన్ నుండి ఏఎస్ఐ సంజయ్ పాటంకర్, హెడ్ కానిస్టేబుల్ అబ్దుల్ ఖయ్యూమ్ గని, భాగ్యశ్రీ గిరి, కానిస్టేబుల్ నిర్మలా గాల్లీలను డ్యాన్స్ చేస్తూ సందడి చేసిన వీడియో ఒకటి ఇంటర్నెట్లో జోరుగా వైరల్ అవుతుంది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల తర్వాత అధికారులు ప్రముఖ బాలీవుడ్ పాట అయిన 'ఖైకే పాన్ బనారస్వాలా' కి డ్యాన్స్ చేశారు. ఇదంతా సదరు పోలీసు సిబ్బంది వీడియో తీశారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయగా.. మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు అధికారులు ఒకే అన్నారు.మరికొందరు నాట్ ఒకే అన్నారు.చివరకు వీడియో ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీంతో వీరిపై చర్యలు తీసుకున్నారు. డ్యాన్స్ చేసిన నలుగురిని సస్పెండ్ చేస్తూ.. జోన్-3 ఇన్చార్జ్ డీసీపీ రాహుల్ మద్నే ఆదేశించారు. యూనిఫామ్కి ఒక రెస్పెక్ట్ ఇవ్వాలని.. పదే పదే డ్యాన్సులు చేస్తూ పోలీసుల పరువు తీయొద్దని వార్నింగ్ ఇచ్చారు. కాగా ప్రస్తుతం ఈ విషయం వైరల్గా మారింది.

# కేవీ విద్యార్థులకు అస్వస్థత

**బాపట్ల** బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారు. కాఫీ పొడి, ఉప్పు, శానిటైజర్ న్ను ఓ విద్యార్థిని మిశ్రమంగా చేసింది. ఆ మిశ్రమాన్ని వాసన చూసిన 20 మందికి విద్యార్థులకు అస్వస్థత గురయ్యారు. ఊపిరి ఆడకపోవడంతో పలువురు ల్యాబ్ నుంచి బయటకు పరుగులు తీశారు. ఉపాధ్యాయులు వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బాపట్ల కేంద్రీయ విద్యాలయంలో ఆరో తరగతి చదువుతున్న 18మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారినందరినీ హుటాహుటిన బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం కోలుకుంటున్నారు. జె?. సి సుబ్బారావు వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా జే. సి మీడియాతో మాట్లాడుతూ ఆ విద్యార్థులంతా అమాయకంగా రకరకాల మిశ్రమాలతో జ్యూస్ చేసుకుని తాగి అస్వస్థతకు గురయ్యారన్నారు. ఎవరికీ ప్రాణాపాయం లేదని ఆయన చెప్పారు.

### రుద్రవరం ఆదర్శ పాఠశాలవిద్యార్థిని

# ట్రిపుల్ ఐటికి ఎంపిక

**– ఘన సన్మానం చేసిన ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం, కమిటీ సభ్యులు.**



**రుద్రవరం** రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని పీ జశ్విత బాగా చదివి మండల స్థాయిలో10వ తరగతిలో మొదటి స్థానం 576 మార్కులతో సాధించి, ఐ ఐ ఐ టీ(ట్రిపుల్ ఐటీ )కి ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటన లో తెలిపినారు. గత సంవత్సరంలో తులసి, ప్రస్తుత సంవత్సరం జేశ్విత కడప ఇడుపులపాయ లో తులసీ ఒంగోలు ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించారని తెలిపారు.ట్రిపుల్ ఐటీ సాధించిన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, పాఠశాలకమిటీ సభ్యులు ,స్నేహితులు అభినందించారు.

# ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ మృతి

**నల్గొండ** నల్లగొండ జిల్లా నిడమానూరు మండలం తుమ్మడనీ లో ప్రమాదం జరిగింది. ఓ రైతు పొలం దున్నుతుండగా.. ప్రమాదశాత్తు ట్రాక్టర్ తిరగబడి డ్రైవర్ గోలి శోభన్ బాబు మృతిచెందాడు. దీంతో, గ్రామంలోని ప్రోక్లైన్ సహాయంతో ట్రాక్టర్ ను పక్కకు తొలగించి.. బురదలో కూరుకుపోయిన శోభన్ బాబు మృతదేహాన్ని అతి కష్టం మీద బైటకు లాగారు గ్రామస్తులు. మృతదేహాన్ని చూసి.. మృతుడి కుటుంబ సభ్యులు బోరున విలపిస్తు కన్నీటి పర్యంతం అయ్యారు.

# ఎస్టీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం

**హైదరాబాద్** ఎస్టీ వర్గీకరణ కు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేయడం చేసేందుకు ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యాచరణను ప్రకటించింది. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశం సమితి జాతీయ చైర్మన్. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ.. వర్గీకరణ అంతం : దళితుల పంతం అనే నినాదం తో పాలకుల పైన పోరాటం చేస్తామన్నారు.

వర్గీకరణ పైన సుప్రీం కోర్ట్ తీర్పును ఉపసంహరించుకోవాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం , రేవంత్ రెడ్డి చేస్తున్న వర్గీకరణ ప్రయత్నం , ఆర్డినేన్స్ ప్రయత్నం మానుకోవాలని సూచించారు. ఉద్యమం కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 2 న ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి, 11 న అధికార , ప్రతిపక్ష పార్టీ ల ప్రజా ప్రతినిధుల ఇళ్ల ముట్టడి ,సెప్టెంబర్ 16 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన... 27 న ఛలో హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం వద్ద నిరసన ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు . ఈ ఆందోళన కార్యక్రమాలతో పాటు , న్యాయ పోరాటం కూడా చేస్తామని స్పష్టం చేశారు.

# గండీపేటలో కూల్చివేతలు

**రంగారెడ్డి** రంగారెడ్డి జిల్లా నార్సింగి మున్సిపల్ పరిధి లోని గండిపేట గ్రామంలో అక్రమ నిర్మాణాలపై అధికారులు ఉక్కుపాదం మోపారు. రోడ్డును ఆనుకొని నిర్మించిన పలు అక్రమ నిర్మాణాలను నాలుగు జెసిబిల సహాయంతో నేలమట్టం చేసారు. కూల్చివేతల దగ్గరికి ఎవరిని రానివ్వకుండా భారీగా పోలీసు బలగాల మోహరించారు. నార్సింగి మున్సిపల్ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి మణిహారిక సారథ్యంలో కూల్చివేతలు కొనసాగాయి.

# జిల్లాలో వైకాపాకు పూర్వ వైభవానికి కృషి

**- రవీంద్రనాథ్ రెడ్డి**

**కడప** కడప జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అహర్నిశలు కృషి చేస్తానని కడప జిల్లా వైసీపీ నూతన అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా నూతన అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన ఈరోజు కడప నగరం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డితో కలిసి కార్యకర్తలను నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ముందుగా మహానేత వయసు రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి నూతన జిల్లా అధ్యక్షునిగా అవకాశం ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు పోయి రాబోయే ప్రతి ఎన్నికలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోయినా, ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే పోరాటాలు ఉధృతంగా చేస్తామని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడి జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు అభినందించారు.

# అన్నట్లు చెత్త పన్నురద్దు చేసాం

**కడప** కూటమి అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి నిలబెట్టుకున్నామని ఎమ్మెల్యే మాధవి రెడ్డి తెలిపారు.ప్రభుత్వం జీవో ఇవ్వకున్నా చెత్త పన్ను వసూలు చెయ్యలేదని,మేయర్ చెత్త పన్ను వసూలు చేసుకోమని చెప్పడం సరి కాదని,కార్పోరేషన్ లో పన్ను వసూలు చెయ్యకుండా జీవో ఉందని,వైసీపీ నేతల కనుసన్నల్లోనే కార్పొరేషన్ అధికారులు ప్రవర్తిస్తున్నారని,కార్పొరేషన్ పరిధిలోని వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని,కార్పొరేషన్ పరిధిలో చెత్త ఎత్తక పోతే కమిషనర్, మేయర్ ఇంటి దగ్గర చెత్త వేస్తామని,కడప నగరాన్ని గంజాయి రహితంగా నగరంగా తీర్చి దిద్దుతామని చెప్పారు.కడపలో గంజాయి ఎవరైనా అమ్మినా, కొన్నా కఠిన చర్యలు చేపట్టే విదంగా పోలీస్ అధికారులను అదేశించామని తెలిపారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కేంద్ర మంత్రి పర్యటన

**– అభివృద్ధి పనులను పరిశీలించిన రైల్వే సహాయ మంత్రి**

**సికింద్రాబాద్** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనులను రైల్వే కేంద్ర సహాయ మంత్రి రవ్నీత్ సింగ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం పరిశీలించారు. మొదటి విడత స్టేషన్ అభివృద్ధి పనులు 712 కోట్లతో కొనసాగుతున్నాయి. అధునాతనమైన టెక్నాలజీ అంతర్జాతీయ విమానాశ్రయ తరహాలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్లాట్ ఫామ్ లకు రూఫ్ టాప్ లు, పార్కింగ్ స్థలాలు ఏసి వెయిటింగ్ హాల్స్, స్టేషన్ రెండువైపులా కొత్త బిల్డింగులు ఏర్పాటుచేస్తున్నారు.రైల్వే కేంద్ర సహాయ మంత్రి రవణీత్ సింగ్ మాట్లాడుతూ 700 కోట్లతో సికింద్రబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టాం. 2026 కల్లా పనులు మొత్తం పూర్తి కావాలి అని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటివరకు 27 శాతం పనులు పూర్తి అయ్యాయి. చర్లపల్లి స్టేషన్ పనులు శరవేగంగా సాగి పూర్తి అయ్యాయి. చర్లపల్లి స్టేషన్ ప్రారంభానికి సిద్దంగా ఉంది.

సికింద్రాబాద్ స్టేషన్లో సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తున్నాం. నీళ్ళ సదుపాయం పెంచేందుకు పెద్ద యెత్తున వాటర్ ట్యాంకు లు సిద్ధం చేస్తున్నాం. కొత్త ప్లాట్ ఫామ్స్, లిఫ్టులు, వెయిటింగ్ హాల్స్, పార్కింగ్ స్థలాలు అభివృద్ధి కూడా జరుగుతుంది. ప్రధాని మోడీ అమృత్ భారత్ స్టేషన్ లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఉన్న 119 రైల్వే స్టేషన్లను 5000 కోట్లతో అభివృద్ధి చేయాలని సూచించారు. అందులో భాగంగానే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కూడా అభివృద్ధి చేస్తున్నాం. లక్షల మంది ప్రయాణికులు సికింద్రబాద్ నుంచి ప్రయాణం చేస్తున్నారు. అందుకే మొదటగా ఇది ఎంపిక చేశాం. నాంపల్లి,చర్లపల్లి సహా ఇంకా చాలా స్టేషన్ లు అభివృద్ధి జరుగుతుందని అన్నారు.

### నేటి నుంచి విశ్వహిందూ పరిషత్

# షష్టిపూర్తి వేడుకలు

విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తయ్యాయని.. ఈ సందర్భంగా షష్టిపూర్తి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి లక్ష్మీనారాయణ తెలియజేశారు. 1964 సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ముంబాయి సమీపంలోని సాందీపని ఆశ్రమంలో విశ్వహిందూ పరిషత్ ను స్థాపించారని పేర్కొన్నారు. ఖీూా సెకండ్ చీఫ్ గురూజీ స్థాపించిన తమ సంఘం ప్రపంచవ్యాప్తంగా విస్తరించిందని, చరిత్రలో నిలిచిపోయే అయోధ్య వంటి భారీ ఉద్యమాలు చేపట్టి, విజయం సాధించిందని ఆనందం వ్యక్తం చేశారు. 1964 నుంచి 2024 వరకు ఆరు దశాబ్దాల కాలంలో తమ సంస్థ హిందూ సమాజ హితం కోసం పనిచేస్తూ వస్తోందని వివరించారు. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ నేతలు నరసింహ మూర్తి, లక్ష్మీనారాయణ ప్రకటన విడుదల చేశారు. 2024 శ్రీకృష్ణ పురస్కరించుకొని ఈనెల 24 నుంచి సెప్టెంబర్ 1వ తారీకు వరకు వారం రోజులపాటు విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ వేడుకలలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల, ఆపై స్థాయి కేంద్రాలలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయా కేంద్రాలలో భారీ కార్యక్రమాలు రూపకల్పన చేసి, వారం పాటు హిందూ బంధువులందరినీ సంఘటితం చేసేందుకు సమ్మేళనాలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా హిందూ బంధువులందరూ రాజకీయాలకు అతీతంగా విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి ఆత్మీయ సమ్మేళనాల్లో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

# చౌటెపల్లి మహిళలతో ఎమ్మెల్యే మాటమంతి

**మడకశిర** అనంతపురం నుంచి మడకశిర కు కారులో ఎమ్మెల్యే రాజు వస్తుండగా చౌటిపల్లి కాలనీలో రోడ్డు పక్కన నిలబడి ఉన్న మహిళల వద్ద కారు ఆపి కాలనీ సమస్యలు తెలుసుకున్నారు. ఐదేళ్లలో కాలనీలో వీధిదీపాలు, తాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రేపు ఉదయాన్నే కాలనీకి అధికారులతో కలిసి సమస్యలు తెలుసుకుంటానని, వీధి దీపాలు ఏర్పాటు చేయించడంతో పాటు తాగునీటి సమస్య పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు.

# కూల్చివేతలు బాధాకరం

**– అక్కినేని నాగార్జున**

**హైదరాబాద్** స్టే ఆర్డర్లు మరియు కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్ కన్వెన్షన్కు సంబంధించి కూల్చివేతలు చేపట్టడం బాధాకరమని నటుడు అక్కినేని నాగార్జున అన్నారు. కూల్చివేతలపై స్పందిస్తూ అయన ఒక ప్రకటన విడుదల చేసారు. మా ప్రతిష్టను కాపాడటం కోసం, కొన్ని వాస్తవాలను తెలియజేయడం కోసం, చట్టాన్ని ఉల్లంఘించేలా మేము ఎటువంటి చర్యలు చేపట్టలేదని చెప్పటానికి ట కొరకు ఈ ప్రకటనను జారీ చేయడం సరైనదని నేను భావించాను.ఆ భూమి పట్టా భూమి. ఒక్క అంగుళం ట్యాంక్ ప్లాన్ కూడా ఆక్రమణకు గురికాలేదు. ప్రైవేట్ స్థలంలో నిర్మించిన భవనమిది. కూల్చివేత కోసం గతంలో ఇచ్చిన అక్రమ నోటీసుపై స్టే కూడా మంజూరు చేయబడింది. స్పష్టంగా చెప్పాలంటే, కూల్చివేత తప్పుడు సమాచారంతో లేదా చట్ట విరుద్ధంగా జరిగింది. ఈరోజు ఉదయం కూల్చివేతకు ముందు మాకు ఎలాంటి నోటీసు జారీ చేయలేదు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదు. చట్టాన్ని గౌరవించే పౌరుడిగా, కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే, కూల్చివేత నేనే నిర్వహించి ఉండేవాడిని.తాజా పరిణామాల వల్ల, మేము ఆక్రమణలు చేశామని, తప్పుడు నిర్మాణాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్ళే అవకాశముంది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలనేదే మా ప్రధాన ఉద్దేశం. అధికారులు చేసిన ఈ చట్ట విరుద్ధ చర్యలకు వ్యతిరేకంగా మేము న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అక్కడ మాకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నానని అయన పేర్కొన్నారు.

# వీధి కుక్కల నియంత్రణ కేంద్రం ప్రారంభం



**సిద్దిపేట** సిద్దిపేట పశు సంవర్ధక శాఖ వీధి కుక్కల నియంత్రణ కేంద్రాన్ని సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రారంభించారు.ఈ కేంద్రంలో కుక్కల ఆపరేషన్ చేసే విధానం గూర్చి పశుసంవర్ధక శాఖ అధికారులు వివరించారు. అలాగే ప్రస్తుతం 20 కుక్కలకు ఆపరేషన్ చేసినట్లు ఈ కేంద్ర డాక్టర్. శ్రీనివాస్ అదనపు కలెక్టర్ కి తెలిపారు. అలాగే కుక్కల ఆశ్రమంను చూశారు. కేంద్ర పరిసరాలు, లోపల ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చేసుకోవాలని సూచించారు. కేంద్ర ఆవరణలో వనమహోత్సవంలో భాగంగా అందరితో కలిసి మొక్కను నాటారు. అనంతరం ప్రక్కన గల ప్రాంతీయ పశు వైద్యశాల లోపల మెడిసిన్ విభాగం, మైనస్ సెల్సియస్ డిగ్రీ భద్రపరిచే వీర్యకణాల పరికరం ఇతరత్రా అన్నింటిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర మొత్తం మీద పిచ్చి కుక్కల వల్ల చాలా మంది చిన్న పిల్లలు, పెద్దవారు ఎంతగానో ఇబ్బందులు గురవుతున్నారని విషయాన్ని దృష్టిలో పెట్టుకుని కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో వీధి కుక్కలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు తొలగించడానికి సిద్దిపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ పునః ప్రారంభిస్తున్నామని, కుక్కల బెడద ఉందని సమాచారం అందిస్తే వాటిని ప్రత్యేక వాహనం లో పట్టుకొని కేంద్రానికి తీసుకువచ్చి ఎస్ఓపి ప్రకారం వాటికి స్టెరిలైజేషన్ మరియు సర్జరీ చేసి ఇక్కడ కొన్ని రోజులు ఆశ్రమంలో విశ్రాంతి కొరకు ఉంచి ఆ తర్వాత వాటిని ఎక్కడ తెచ్చారో ఆ ప్రాంతంలో విడిచిపెడతారు.

దీని ఫలితం తొందరగా గర్భం రాదని.. రానున్న రోజుల్లో కుక్కల బెడద అనేది లేకుండా పోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పట్టణ ప్రజలపై అక్కడక్కడ వీధి కుక్కలు దాడులు చేస్తున్నాయని, వీధి కుక్కలను నియంత్రించడంపై సిద్దిపేట మున్సిపాలిటీ ప్రత్యేక దృష్టి సాధించిందని అన్నారు. సిద్దిపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి కుక్కలకు కూడా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇక్కడే చేయనున్నట్లు తెలిపారు. వీధి కుక్కలతో ప్రజలు ఎవరైనా ఇబ్బంది ఎదుర్కొంటే మున్సిపల్ అధికారులకు కానీ, ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ నిర్వాహకులకు గాని సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. రానున్న రోజుల్లో ఈ కేంద్రాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి జగత్ కుమార్ రెడ్డి, సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ప్రేరణ, పశు వైద్యాధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# సరిపోదా శనివారం 29న విడుదల

## - సెన్సార్ పూర్తి చేసుకున్నట్లు ప్రకటన

నాని కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం' .. నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తుండగా.. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తమిళ నటుడు ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరుసగా మూవీ ప్రమోషన్స్ చేస్తుంది.అయితే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పనులు పూర్తి చేసుకున్నట్లు నాని సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. ఈ సందర్భంగా ఒక వీడియోను కూడా వదిలాడు. 'సరిపోదా శనివారం' సెన్సార్ కంప్లీట్ అయ్యింది. సెన్సార్ బోర్డ్ జ/ం సర్టిఫికెట్ ఇచ్చింది. అలాగే 2 గంటల 35 నిమిషాలు రన్ టైం అని నాని చెప్పగా.. వెనక నుంచి ఎస్‌జే సూర్య వచ్చి ప్లస్ 15 మినిట్స్ అంటాడు. మొత్తం 2 గంటల 50 నిమిషాలు అంటే సుందరానికి కూడా ఇదే రన్ టైం కదా అంటూ ఎస్‌జే సూర్య అనగా.. అంటే కాదు.. 'సరిపోదా శనివారం' అంటూ నాని అనడం ఇది ఒక యాక్షన్ మూవీ అండ్ లవ్ స్టోరీ అంటూ వీడియోను వదిలారు.

# నిర్మాత అశ్వినీదత్‌కు చిరు కానుక

## - అరుదైన శంఖం అందించిన మెగాస్టార్




ప్రముఖ నిర్మాత అశ్వనీదత్‌కు అగ్ర కథానాయకుడు చిరంజీవి విలువైన కానుక అందజేశారు. 'ఇంద్ర' రీ రిలీజ్ ను పురస్కరించుకుని ఆ చిత్రబృందాన్ని శుక్రవారం చిరు కలిశారు. నిర్మాత అశ్వనీదత్, దర్శకుడు బి.గోపాల్, సంగీత దర్శకుడు మణిశర్మ, సినీ రచయితలు పరుచూరి గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, చిన్నికృష్ణలను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. ఆ సినిమా విశేషాలను నెమరువేసుకున్నారు. ఇందులో భాగంగా అశ్వనీదత్‌కు ఒక అందమైన శంఖాన్ని బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ అశ్వనీదత్ తాజాగా ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. ఈ విజయశంఖాన్ని కానుకగా మీరు ఇచ్చారు. కానీ, ఇంద్రుడై, దేవేంద్రుడై దానిని పూరించింది మాత్రం ముమ్మాటికీ మీరే. ఈ కానుక అమూల్యం. ఈ జ్ఞాపకం అపురూపం. అదెప్పటికీ నా గుండెల్లో పదిలం అని పేర్కొన్నారు. 'ఇంద్ర' టీమ్‌ను కలవడంపై చిరు ఆసక్తికర ట్వీట్ చేశారు. 'ఇంద్ర' క్రియేట్ చేసిన సునామీ గుర్తుచేస్తూ 22 సంవత్సరాల తర్వాత మరోసారి థియేటర్లలో రిలీజైన సందర్భంగా చిరు సత్కారం. సినిమా మేకింగ్ విశేషాలను నెమరు వేసుకోవడం జరిగిందని తెలిపారు. ఇంద్ర' సినిమా నా జీవితంలో ఎంతో ముఖ్యమైనది. కాలం మారిపోతుంది. తరాలు మారిపోతాయి. ఒక్కరు మాత్రమే కాలానికి ఎదురీది.. తరాలను దాటి.. శాశ్వతంగా నిలిచి పోరాటం చేస్తారు. అలాంటి వ్యక్తే మెగాస్టార్ చిరంజీవి. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని నిర్మించడం నా అదృష్టం. థాంక్యూ చిరు. త్వరలో మీతో ఐదో చిత్రం కూడా నిర్మిస్తా అని మాటిస్తున్నా అని ఇటీవల 'ఇంద్ర' రీ రిలీజ్‌ను ఉద్దేశించి అశ్వనీదత్ పేర్కొన్నారు. చిరంజీవి - అశ్వనీదత్ కాంబినేషన్‌లో ఇప్పటివరకూ నాలుగు చిత్రాలు తెరకెక్కాయి. ఈ కాంబోలో తెరకెక్కిన తొలి చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఎన్నో రికార్డులను బ్రేక్ చేసింది. ఎవర్‌గ్రీన్ క్లాసిక్ మూవీగా గుర్తింపు సొంతం చేసుకుంది. చిరు హీరోగా నటించిన 'చూడాలని వుంది', 'ఇంద్ర', 'జై చిరంజీవ'లను అశ్వనీదత్ నిర్మించారు.

# కల్కి-2 లో ప్రభాస్‌ను మరింత బెస్ట్‌గా చూపిస్తాం

## - అర్షద్ వార్సీ వ్యాఖ్యలకు స్పందించిన నాగ్ అశ్విన్




బాలీవుడ్ నటుడు అర్షద్ వార్సీ వ్యాఖ్యలపై కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్ స్పందించారు. 'కల్కి' సినిమాలో ఓ సన్నివేశాన్ని పోస్ట్ చేసిన నెటిజన్.. ఈ ఒక్క సీన్ బాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తంతో సమానం అని క్యాప్షన్ పెట్టారు. ఈ పోస్ట్‌పై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ.. టాలీవుడ్, బాలీవుడ్ అని విడదీసి మాట్లాడొద్దన్నారు. 'నార్త్-సౌత్, టాలీవుడ్ వెర్సస్ బాలీవుడ్.. ఇలా పోలుస్తూ వెనక్కి వెళ్లొద్దు. మనమందరం ఒక ఇండస్ట్రీకి చెందినవాళ్లమే. అర్షద్ కొంచెం హుందాగా మాట్లాడాల్సింది. అయినా ఫర్వాలేదు. మేము అతడి పిల్లల కోసం 'కల్కి' బుజ్జి బొమ్మలు పంపిస్తాం. కల్కి రెండోభాగం కోసం మరింత కష్టపడి పనిచేస్తాను. అందులో ప్రభాస్‌ను బెస్ట్‌గా చూపిస్తాను అని రాసుకొచ్చారు. ప్రపంచంలో చాలామంది మనల్ని ద్వేషిస్తారు. కానీ, మనం వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్లాలి అని నాగ్‌అశ్విన్ చెప్పారు. ప్రభాస్ కూడా ఇదే మాట అంటుంటారని ఆయన తెలిపారు. మరోవైపు ప్రభాస్‌పై అర్షద్ వార్సీ చేసిన కామెంట్స్ తీవ్ర చర్చనీయాంశం గా మారుతున్నాయి. వీటిని ఖండిస్తూ పలువురు సెలబ్రిటీలు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. తాజాగా ఈ అంశంపై 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు బాలీవుడ్ మూవీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌కు లేఖ రాశారు. అభిప్రాయాల్ని వ్యక్తపరిచే హక్కు అందరికీ ఉన్నప్పటికీ, అర్షద్ చేసిన వ్యాఖ్యలు ప్రభాస్‌ని తక్కువ చేసేలా, వ్యతిరేకతకు కారణమయ్యేలా ఉన్నాయి. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఆయనకు సూచనలు చేస్తారని ఆశిస్తున్నాం. ప్రాంతం, భాషతో సంబంధం లేకుండా నటీనటులంతా గౌరవంగా ఉండాలని కోరుతున్నాం. మనమంతా ఒకే కుటుంబంలో భాగమని గుర్తుంచుకోవాలి. ఈ ఐక్యతని కాపాడుకుందాం అంటూ అసోసియేషన్ అధ్యక్షురాలు పూనమ్ థిల్లాన్‌కు రాసిన లేఖలో విష్ణు పేర్కొన్నారు.

# చిత్రపరిశ్రమలో క్యాస్ట్ కౌచింగ్

## - జస్టిస్ హేమ కమిటీ రిపోర్టుతో ప్రకంపలు

## - నివేదికతో ఖంగుతిన్న నేచురల్ స్టార్ నాని



మలయాళ చిత్ర పరిశ్రమపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ సంచలనంగా మారిన సంగతి తెలిసిందే! అందులో వెల్లడైన విషయాలతో యావత్తు చిత్ర పరిశ్రమ అవాక్కైంది. తాజా దీనిని ఉద్దేశించి నేచురల్ స్టార్ నాని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నివేదికలో విషయాలు తెలుసుకుని ఎంతో బాధపడినట్లు వెల్లడించారు. 'హేమ కమిటీ ఇచ్చిన నివేదికలో విషయాలు తెలుసుకుని షాక్ అయ్యాను. నా హృదయం ముక్కలైంది. నా సెట్స్‌లో లేదా చుట్టుపక్కల ఇలాంటి సంఘటనలు జరగడం నేను ఎప్పుడూ చూడలేదు. మెయిన్ స్ట్రీమ్ మూవీస్‌కు సంబంధించి ఇలాంటివి జరగవని నేను అనుకుంటున్నా. భారీ చిత్రాలను తెరకెక్కించడం కోసం ప్రతి ఒక్కరూ శ్రమిస్తుంటారు. నా చుట్టూ ఉన్నవాళ్లు కాస్త జాగ్రత్తగా ఉండి ఉండొచ్చు. అందుకే నా లొకేషన్స్‌లో ఇలాంటి సంఘటనలు జరిగినట్లు ఎప్పుడూ నా దృష్టికి రాలేదు. కాబట్టి, ఈ నివేదిక గురించి చదివినప్పుడు.. 'ఇలా ఎక్కడ జరుగుతుంది' అని షాకయ్యా. సినీ రంగంలో రాణించాలని, తమ కలలు నెరవేర్చుకోవాలని ఆసక్తితో చాలామంది మహిళలు ఇప్పటి రోజుల్లో పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. గతంతో పోలిస్తే ఇండస్ట్రీపై ఆసక్తి చూపించే మహిళల సంఖ్య ఇప్పుడు మరింత పెరిగింది. వారు రాణించడానికి ఇక్కడ అనువైన పరిస్థితులు ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి జస్టిస్ హేమ కమిటీ రిపోర్ట్ సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన నివేదికలో షాకింగ్ విషయాలు బయటకొచ్చాయి. ఈ నివేదిక భారతీయ చిత్ర పరిశ్రమలు అన్నింటిలోనూ చర్చకు దారితీసింది. దీంతో పలు చిత్రపరిశ్రమలకు చెందిన నటీనటులు తమ అభిప్రాయాలను ధైర్యంగా తెలియజేస్తున్నారు. కోలీవుడ్‌లోనూ కాస్టింగ్ కౌచ్ ఉందని యువ నటి సనమ్‌శెట్టి పేర్కొన్నారు. వేధింపులకు పాల్పడిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా కేవలం నివేదికల మీద నివేదికలు విడుదల చేసినంత మాత్రాన ఉపయోగం లేదని బాలీవుడ్ నటి తనూశ్రీ దత్తా అన్నారు.

ఇదే విషయంపై మలయాళ నటుడు టొవినో థామస్కూడా మాట్లాడారు. 'కమిటీతో నేను మాట్లాడాను. మలయాళ చిత్ర పరిశ్రమలో మాత్రమే ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఒకవేళ ఇదే విధమైన కమిటీని ప్రపంచవ్యాప్తంగా ఏ పరిశ్రమలో ఏర్పాటుచేసినా.. ఈ సమస్య ప్రతిచోటా ఉందనే విషయం అందరకూ తెలుస్తుంది. ఇప్పుడు అందరూ మా చిత్ర పరిశ్రమలో ఇలా జరుగుతుందని మాట్లాడుతుంటే నేను ఈ పరిశ్రమలో వ్యక్తినే కాబట్టి నాకెంతో బాధగా ఉంది.ఇలాంటి వాటికి పాల్పడిన వారికి తప్పక శిక్ష పడాలని టోవినో అన్నారు.

# ఆగ్రా సన్నివేశాలు వైరల్

## - సోషల్ మీడియా కామెంట్స్‌పై నొచ్చుకున్న రుహానీ శర్మ



రుహానీ శర్మ నటించిన 'ఆగ్రా'లోని కొన్ని సన్నివేశాలు నెట్టింట వైరల్ కావడంపె ఆమె అసహనం వ్యక్తంచేశారు. ఈ సినిమా కథ ఎన్నో అవార్డులను గెలుచుకుందని.. దాన్ని పట్టించుకోకుండా తన సన్నివేశాలను వైరల్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. రుహానీ నటించిన 'ఆగ్రా' గతేడాది విడుదలైంది. తాజాగా ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. దీంతో కొందరు ఇందులోని బోల్డ్ సన్నివేశాలను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. రుహానీ ప్రైవేట్ వీడియోస్ అంటూ వాటిని వైరల్ చేస్తున్నారు. దీనిపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ లేఖను విడుదల చేశారు. ఆగ్రా'లోని సన్నివేశాలు లీక్ అయినప్పటినుంచి నేను ఎంతో నిరుత్సాహంగా ఉన్నాను. నా బాధను వివరించడానికి నిరుత్సాహం అనేది కూడా చిన్నమాటే. మా కష్టాన్ని, అంకితభావాన్ని విస్మరించి కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే వైరల్ చేయడం హృదయవిదారకంగా ఉంది. కళాత్మక చిత్రాలను రూపొందించడం ఎంతో పెద్ద సవాలు. వాటి కోసం నిద్ర లేని రాత్రులు గడపాలి. అలాంటి చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి రక్తాన్ని చెమటగా మార్చాలి. కన్నీళ్లను అర్థం చేసుకోకుండా కొందరు దాని గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. కొన్ని సన్నివేశాల ఆధారంగా సినిమాపై ఓ నిర్ణయానికి రాకూడదు. అది సరైన పద్ధతి కాదు. ఈ చిత్రాన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023లో ప్రదర్శించారు. చిత్ర బృందానికి దక్కిన గౌరవం అది. ఈ సినిమా అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్‌లో వర్క్ చేసినందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఈ సినిమా శైలిని అందరూ గుర్తించాలని కోరుతున్నాను. కళ ఎప్పుడూ సులభంగా, సౌకర్యవంతంగా ఉండదు. ఎన్నో భావోద్వేగాలతో ముడిపడి ఉంటుంది. కళాకారుల శ్రమను వృథా చేయకండి. సినిమా గొప్పతనాన్ని అర్థం చేసుకోండి' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

# ఆస్పత్రి నుంచి రవితేజ డిశ్చార్జ్



మాస్ మహారాజ రవితేజ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. సాఫీగా సాగిన సర్జరీ అనంతరం విజయవంతంగా డిశ్చార్జ్ అయ్యాను. తాను ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నానని, త్వరలోనే సెట్‌లో అడుగుపెట్టేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లుగా చెప్పారు. తన క్షేమాన్ని ఆకాంక్షిస్తూ మెసేజ్‌లు చేసిన వారందరికి ధన్యవాదాలు అంటూ రవితేజ రాసుకోచ్చాడు. రవితేజ 67 ప్రాజెక్ట్ షూటింగ్ సమయంలో రవితేజకు ప్రమాదం జరుగగా.. అతడి కుడిచేతికి గాయం అయ్యింది. అయితే నొప్పిభరిస్తునే షూటింగ్‌లో పాల్గొన్నాడు రవితేజ. అయితే షూటింగ్ అనంతరం ఈ గాయం ఎక్కువ కావడం వలన చిత్రబృందం ఆయనను ఆస్పత్రికి తరలించారు. రవితేజను పరిశీలించిన వైద్యులు ఆయనకు శస్త్రచికిత్స చేసి, ఆరు వారాల పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఇక రవితేజకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న అతని అభిమానులు ఆస్పత్రికి తరలివస్తున్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.